జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన


NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 146 విశాఖపట్నం గురువారం 10 ఫిబ్రవరి 2022 8 పేజీలు వెల : 5.00



# మోడీ ఇప్పటికైనా న్యాయం చేస్తారా..?

విజయవాడ, ఫిబ్రవరి 9, :ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిందని మీరు చెప్పిన మాట వాస్తవమే. హడావిడిగా చేసిన వల్ల ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలూ నష్టపోయాయి. అయితే పాపం మొత్తాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పైకి నెట్టేసే ప్రయత్నం చేశారు. ఆరోజు ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ సహకారంతోనే రాష్ట్ర విభజన జరిగిందన్న సంగతి అందరికీ తెలిసిందే. అయినా మోదీ ప్రత్యేక హోదా అంశాన్ని మరుగున పర్చడానికి కాంగ్రెస్ ను వాడుకున్నారు. కాంగ్రెస్ చేసింది తప్పే. విభజన జరిగి ఏడేళ్లు దాటుతుంది. 2014 ఎన్నికలకు ముందు తల్లీ, బిడ్డను వేరు చేసిందని వాపోయిన మోదీ అధికారంలోకి రాగానే రెండు రాష్ట్రాలకు చేసిందేమీ లేదు. పూర్తి స్థాయి మెజారిటీ రావడంతో ఏపీ, తెలంగాణను పట్టించుకోలేదు. ఏడేళ్ల నుంచి నిధుల కేటాయింపులో ఏపీకి, తెలంగాణకు ప్రత్యేకంగా కేటాయించింది లేదు. ఇక విభజన హామీలను కూడా పూర్తిగా పక్కన పెట్టేశారు. ఏపీకి ప్రత్యేక హోదా అవసరం. విభజన జరిగిన తర్వాత పూర్తిగా నష్టపోయిన రాష్ట్రం ఏపీ మాత్రమే. రాజధానిని కోల్పోయి పారిశ్రామికంగా వెనకబడి ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉండగా ప్రత్యేక హోదాను పూర్తిగా పక్కన పెట్టేశారు. నీతి ఆయోగ్ పేరిట హోదా ఇక కష్టసాధ్యమని తేల్చేశారు. దక్షిణాది రాష్ట్రం కావడంతోనే ఈ వివక్ష పాటించారని ఎవరికైనా అర్థమవుతుంది. రెండోసారి పూర్తి స్థాయి మెజారిటీ రావడంతో మోదీని ఏమీ చేయలేక, అనలేక ఏపీలోని రాజకీయ పార్టీల అధినేతలు మౌనంగా ఉంటున్నారు. కాంగ్రెస్ చేసింది తప్పే. దాని ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఆ పార్టీ అనుభవిస్తుంది. నాడు కేంద్రంలో అధికారంలోకి రావడానికి కారణమైన ఏపీ కాంగ్రెస్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. మరో రెండు దశాబ్దాలు కాంగ్రెస్ ఏపీలో కనపడే అవకాశాలు లేవు. చచ్చిపోయిన కాంగ్రెస్ ను చంపి ఇంకా ఏంసాధిస్తారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అలాగే బీజేపీ కూడా. ఏడేళ్ల నుంచి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి వాటిని (మిగతా 2లో..)

# ఇది పసలేని బడ్జెట్..

## రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎంపీ విజయసాయి రెడ్డి..

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ కోణంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్.. చెత్త బడ్జెట్ అని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వి. విజయసాయిరెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యసభలో బుధవారం కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఎంపీ విజయసాయి రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశ పరిచిందని అసంతృప్తి వ్యక్తంచేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఎలాంటి పస లేదన్నారు. ఆత్మ నిర్భరత కేంద్రానికే కాదు రాష్ట్రాలకూ అవసరమేనని స్పష్టం చేశారు. సెస్‌లు, సర్‌ఛార్జ్‌ల పేరుతో రాష్ట్రాల పన్ను వాటా తగ్గించారని తెలిపారు. పెట్రోల్ విషయంలో ట్యాక్స్ వాటా 40 శాతం తగ్గిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఈ బడ్జెట్ పరమ అధ్వాన్నంగా ఉందన్నారు. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్ అన్న చందంగా కేంద్ర బడ్జెట్ ఉందని కామెంట్ చేశారు. ఆత్మ నిర్భర భారత్ అంటున్న కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రాల ఆత్మ నిర్భరత అవసరం లేదా ? అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సెస్, సర్ చార్జీలు పెంచుతోందన్నారు. రాష్ట్రాలకు పన్నుల వాటా పంచకుండా ఇలా కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్నుల వాటా రాష్ట్రాలకు పంచాలని సిఫారసు చేసిందని గుర్తు చేశారు. కానీ సేస్, సర్చార్జీల వల్ల రాష్ట్రాలకు దక్కుతున్నది 29శాతం మాత్రమే అన్నారు. కేంద్రం నుంచి పన్నుల వాటా ఏపీకి (మిగతా 2లో..)



## అసంపూర్ణంగా చర్చలు

### టికెట్ ధరలపై నిర్ణయం తీసుకోలేదు: పేర్నినాని



అమరావతి: ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో మంత్రి పేర్నినాని సమావేశం ముగిసింది. గురువారం రోజు సీఎంతో సినీ ప్రముఖుల సమావేశం ఉంటుందని మంత్రి పేర్నినాని తెలిపారు. ఇండస్ట్రీ సమస్యలపై సినీ ప్రముఖులు సీఎంతో చర్చిస్తారని మంత్రి పేర్కొన్నారు. సినిమా టికెట్ ధరల అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని పేర్నినాని స్పష్టం చేశారు. థియేటర్, డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్లు కమిటీకి ప్రతిపాదనలిచ్చారని, సినీ పెద్దల నుంచి తమకు ఇప్పటివరకు ప్రతిపాదన రాలేదని పేర్నినాని తెలిపారు. సినిమా టికెట్ ధరలపై కమిటీ రిపోర్ట్ ఇంకా రాలేదని, కమిటీ రిపోర్ట్ వచ్చాక దానిపై చర్చిస్తామని మంత్రి పేర్నినాని చెప్పారు. తమ్మారెడ్డి తనకు సమస్యను వివరిస్తే..పరిష్కరిస్తామని మంత్రి పేర్నినాని అన్నారు.



## నచ్చింది ధరించే హక్కు మహిళలకు ఉంది: ప్రియాంక

న్యూఢిల్లీ: హిజాబ్ ధరించి కళాశాలకు వచ్చారనే కారణంగా తరగతి గదులకు అనుమతించక పోవడంతో కోర్టును ఆశ్రయించిన కర్ణాటక విద్యార్థినులకు కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా బాసటగా నిలిచారు. తాము ఎలాంటి దుస్తులు ధరించుకోవాలో నిర్ణయించుకోవడం మహిళల హక్కు అని, (మిగతా 2లో..)

## ఏపీకి ప్రత్యేక హెూదా హామీని కేంద్రం నెరవేర్చాలి: వైఎస్సార్‌సీపీ ఎంపీలు



న్యూఢిల్లీ: ఏపీకి ప్రత్యేక హెూదా హామీని కేంద్రం నెరవేర్చాలని వైఎస్సార్‌సీపీ ఎంపీలు అన్నారు. బుధవారం ఢిల్లీలో మీడియా సమావేశంలో ఎంపీలు మార్గాని భరత్, లావు శ్రీకృష్ణదేవరాయలు, నందిగం సురేష్ మాట్లాడారు. ఏపీకి కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని బీజేపీ సరిదిద్దాలని.. ఏపీ విభజన హామీలపై 8 ఏళ్లుగా పోరాడుతున్నామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. కేంద్రం గతీ శక్తీ అంటూ కొత్త కథలు చెబుతోందని మండిపడ్డారు. గతీశక్తి పథకం నిధులను ఏపీ విభజన హామీలకు ఖర్చు చేయాలన్నారు. బడ్జెట్ కేవలం గణాంకాల గారడీ విద్యేనన్నారు. "కేంద్ర బడ్జెట్ నిరాశపరిచింది. కేంద్ర బడ్జెట్ పేదలు, రైతులకు వ్యతిరేకం. ఫెర్టిలైజర్స్ సబ్సీడీని 25 శాతం తగ్గించి రైతులకు అన్యాయం చేశారు. పీఎం గరిబ్ అన్న యోజన పథకం ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. ఉపాధి హామీ పథకానికి కూడా బడ్జెట్ కేటాయింపులు తగ్గించారు. గ్రామీణాభివృద్ధి పథకాలకు కేటాయింపులు తగ్గించారు. స్వయం సహాయక పథకాలకూ బడ్జెట్‌లో నిధులు తగ్గించారు. కరోనా సమయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా బడ్జెట్ ఉండాలని నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ కూడా సూచించారు. కరోనాలో ప్రజలను ఆదుకోవాల్సిందిపోయి..సబ్సీడీల్లో కోతపెట్టారని" వైఎస్సార్‌సీపీ ఎంపీలు మండిపడ్డారు.

రఘురామ నోరు అదుపులో పెట్టుకో: మార్గాని భరత్

రఘురామ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఎంపీ మార్గాని భరత్ అన్నారు. నోరు పారేసుకుంటే అదే రేంజ్‌లో కౌంటర్ ఇస్తామన్నారు. ఇంతవరకూ నీ వయసుకు గౌరవమించి మాట్లాడుతున్నామన్నారు.

## మోదీ హయాంలో పౌరయుద్ధం దిశగా దేశం: లాలూ




న్యూఢిల్లీ: హిజాబ్ వివాదంపై ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ విమర్శలు గుప్పించారు. మోదీ హయాలో దేశం పౌరయుద్ధం దిశగా వెళ్తోందని ఆరోపించారు. ద్రవ్యోల్బణం గురించి కానీ, పేదరికం గురించి కానీ వాళ్లు మాట్లాడటం లేదని, అయోధ్య, వారణాసి గురించి మాత్రమే మాట్లాడతారని అన్నారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ఓడిపోతామనే నిరాశానిస్పృహల్లో బీజేపీ ఉందని అన్నారు. అల్లర్లు, ఆలయాల గురించి మాత్రమే బీజేపీ మాట్లాడుతుందని, 70 ఏళ్ల క్రితం మన పూర్వీకులు బ్రిటిషర్లను ఈ దేశం విడిచివెళ్లేలా చేశారని, ఇప్పుడు బీజేపీ రూపంలో బ్రిటిషర్లు దేశంలోకి తిరిగి వచ్చారని ఆక్షేపించారు. యూపీ ఎన్నికల్లో తమ మద్దతు సమాజ్‌వాదీ పార్టీకే ఉంటుందని లాలూ స్పష్టం చేశారు.

# క్వాడ్ దేశాలపై నిప్పులు చెరిగిన చైనా



న్యూఢిల్లీ : క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డయలాగ్ (క్వాడ్) దేశాలపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దేశాలు ప్రచ్ఛన్న యుద్ధం మనస్తత్వంతో వ్యవహరిస్తున్నాయని, ఈ ప్రాంతంలో చీలికలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించింది. ఈ నెల 11న మెల్‌బోర్న్‌లో క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరగనున్న నేపథ్యంలో చైనా ఈ ఆరోపణలు చేసింది. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ కలిసి క్వాడ్‌గా ఏర్పడిన సంగతి తెలిసిందే. జపాన్‌లో ఈ ఏడాది జరగనున్న క్వాడ్ దేశాధినేతల సమావేశానికి ఎజెండాను నిర్ణయించేందుకు ఫిబ్రవరి 11న క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరగబోతోంది. మన దేశ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ సదస్సుకు హాజరవుతారు. ఇండో-పసిఫిక్ ప్రజాస్వామిక దేశాల మంత్రుల స్థాయి సమావేశం జరగడం ఇది నాలుగోసారి. గత సెప్టెంబరులో జరిగిన ఈ నాలుగు దేశాల అధినేతల సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఫిబ్రవరి 11న జరిగే విదేశాంగ మంత్రుల సమావేశంలో చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్ళపై చర్చించనున్నట్లు వస్తున్న వార్తలపై స్పందించాలని మీడియా కోరినపుడు చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి ఝావో లిజియాన్ స్పందిస్తూ, అమెరికా ఓ ప్రజాస్వామిక దేశంగా తన కీర్తిప్రతిష్ఠలను చాలా కాలం క్రితమే కోల్పోయిందన్నారు. అమెరికా తరహా ప్రజాస్వామిక ప్రమాణాలను అంగీకరించాలని ఇప్పటికీ ఇతర దేశాలను నిర్బంధించే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రజాస్వామిక విలువల మధ్య విభజన రేఖలు గీస్తూ, చిన్న చిన్న బృందాలను కలుపుతోందన్నారు. ఇది ప్రజాస్వామిక విలువలకు పరిపూర్ణంగా ద్రోహం చేయడమేనని ఆరోపించారు. ఘర్షణలను సృష్టించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. శాంతి, అభివృద్ధి, సహకారాలను చైనా కోరుకుంటోందన్నారు. విస్తృత, సమ్మిళిత, ఏదైనా ఇతర దేశాన్ని లక్ష్యంగా (మిగతా 2లో..)



# ఎస్టీల అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం




పర్చూరు : ఎస్టీలను రాజకీయంగా ప్రోత్సహించి, వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసిందని, ఎస్టీల అభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇసుక దర్శిలోని, ఏలూరి క్యాంపు కార్యాలయంలో, బుధవారం బాపట్లపార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన, ఎస్టి సెల్ బలోపేతం కోసం చేపట్టాల్సిన వ్యూహంపై, ఎస్టీ సెల్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బాపట్ల పార్లమెంట్ తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి హాజరై ప్రసంగించారు. ఎన్.టి. సెల్ బలోపేతమే లక్ష్యంగా, ప్రతిఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, పార్టీ బలోపేతం కోసం కమిటీల పునర్నియామకం చేపట్టినట్టు చెప్పారు. దీనిలో భాగంగా తెలుగు దేశం పార్టీకి, అనునిత్యం వెన్నంటి ఉండే ఎస్టీ సెల్ విభాగాన్ని, మరింత బలోపేతం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించి నట్లు తెలిపారు. ఎస్టీ సామాజికవర్గ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ, ఒక పటిష్ఠ ప్రణాళిక రూపొందించిందన్నారు. దీనిలో భాగంగా సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు అధ్యయన కమిటీ వేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, అధినేత చంద్రబాబు ఎస్టీల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుచేశారని ఆయన గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నిటినీ నిలిపి వేసిందన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే సంకల్పంతో చంద్రబాబు సుపరిపాలన అందించారని చెప్పారు.వైసీపీ ప్రభుత్వ అసమర్థ, చేతకాని పాలనలో యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు.? చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు, సబ్సిడితో బ్యాంకు రుణాల ద్వారా నిరుద్యోగయువతకు స్వయంఉపాధి కల్పిస్తే, జగన్ వాటిని రద్దు చేసి నిరుద్యోగుల పొట్టకొట్టారని విమర్శించారు.ముఖ్యమంత్రి కి అప్పులు తేవటంపై ఉన్న శ్రద్ధ రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పించటంపై లేకపోవటం సిగ్గుచేట న్నారు.ప్రజల సమస్యలను చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వడంలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్నా యన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని గాలికొదిలి, ప్రశ్నించేవారిపై కేసులు పెడితే భయభ్రాంతులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. అరాచక పాలన పై ప్రజలు సమైక్య పోరుకు సిద్ధం కావాలన్నారు. సంఘటిత పోరాటాలకు ప్రజలందరూ కలిసి రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఓడించేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలన్నారు. ఎస్టిసంఘాన్ని మరింత బలోపేతం చేసి ప్రభుత్వ సాగిస్తున్న అరాచక విధ్వంసకర పాలన తీరు తెన్నులను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. ఈ సందర్భంగా వారు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరిని ఎస్టీ నాయకులు పూలమాల,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి. సెల్ బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మద్దుల అంకాలు,తెలుగుమహిళా కార్యదర్శి మిరియాల వెంకటరమణ, బాపట్ల నియోజకవర్గ నాయకులు గాంధీ, శ్రీకాంత్, రేపల్లెనాయకులు కొమరగిరి నాగేశ్వరరావు, మద్దులవీరాంజనేయులు, పర్చూరునియోజక వర్గనాయకులు బాలిగ శివపార్వతి, చేవూరి రమణమ్మ, ఇంఢ్ల శ్రీనివాస్, అద్దంకినియోజకవర్గం చెందిన అద్దంకి. అంకారావు,బూజురు వెంకట్రా వు, బేతపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నచ్చింది ధరించే హక్కు మహిళలకు ఉంది: ప్రియాంక

(మొదటి పేజీ తరువాయి)

ఆ హక్కుకు భారత రాజ్యాంగం హామీ ఇస్తోందని అన్నారు. బికినీ వేసుకోవాలా, చీరకొంగుతో ముసుగు వేసుకోవాలా, జీన్స్ ధరించాలా అనేది ఆమె ఇష్టాన్ని బట్టే ఉంటుందని అన్నారు. వస్త్రధారణ పేరుతో మహిళలను వేధించడం ఆపాలని ఒక ట్వీట్‌లో ప్రియాంక పేర్కొన్నారు. 'లడ్‌కీహూ లడ్‌సకతీ హూ' అంటూ హ్యాష్‌ట్యాగ్ కూడా ఇచ్చారు.

## మోడీ ఇప్పటికైనా న్యాయం చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రయవేటీకరించడంపై ఏపీ ప్రజల కడుపు మండిపోతుంది. కాంగ్రెస్ పై నెపం నెట్టేముందు తాము ఏం చేశామో మోదీ గుర్తు చేసుకోవడం మంచిది. కాంగ్రెస్ విభజన చేసి ఎంత పాపం చేసిందో? అదే పాపాన్ని బీజేపీ కూడా మూటగట్టు కుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

## క్వాడ్ దేశాలపై నిప్పులు చెరిగిన చైనా

(మొదటి పేజీ తరువాయి)

చేసుకొనని ఆసియా-పసిఫిక్ సెక్యూరిటీ సిస్టమ్‌ను తాము నిర్మిస్తామన్నారు. అమెరికా, సంబంధిత ఇతర దేశాలు పరిస్థితిని స్పష్టంగా అర్థం చేసుకుంటాయని, సావధానంగా ఉంటూ, ప్రచ్ఛన్న యుద్ధ మనస్తత్వాన్ని విడనాడుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రాంతీయ దేశాల మధ్య చీలికలు తేవడం ఆపుతాయని, ప్రాంతీయ శాంతి, సుస్థిరత, సౌభాగ్యాల కోసం కృషి చేస్తాయని ఆశిస్తున్నామన్నారు. దక్షిణ చైనా సముద్రం, ఇండో-పసిఫిక్ ప్రాంతంపై తన ప్రభావాన్ని తగ్గించడానికి క్వాడ్ దేశాలు ప్రయత్నించే అవకాశం ఉందని చైనా ఆందోళన చెందుతోంది.

## ఇది పసలేని బడ్జెట్..

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికేడాది తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏపీపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తోందన్నారు.
రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రసంగం..
ఆర్థిక సంఘం ఫార్ములా వల్ల జనాభా నియంత్రించని రాష్ట్రాలు ప్రయోజనం పొందుతున్నాయన్నారు. జనాభా నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోతున్నాయన్నారు. 2010-2015 మధ్య ఏపీ షేర్ 6.9 శాతం కాగా, 2015-2020 నాటికి ఏపీ పన్నుల వాటా 4.3 శాతానికి పడిపోయిందని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. వ్యవసాయంపై ఏపీ ప్రభుత్వం 5.9 శాతం నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. కానీ, కేంద్రం వెచ్చిస్తోంది 3.9 శాతం మాత్రమేనని చెప్పారు. విద్య కోసం ఏపీ 11.8 శాతం ఖర్చుచేస్తుంటే కేంద్రం 2.6 శాతం ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లోనూ కేంద్రం కంటే రాష్ట్రామే ఎక్కువ ఖర్చు చేస్తోందని చెప్పారు. ఏపీ ప్రభుత్వంపై కేంద్రం సవతి ప్రేమ చూపిస్తోందని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.
ఏపి విభజన చట్టంలో పెండింగ్ సమస్యలను ఇంకా పరిష్కరించలేదని విజయసాయి రెడ్డి అన్నారు. కేంద్రం విద్యాసంస్థలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. లోపభూయిష్టంగా కాంగ్రెస్ విభజనచట్టం చేస్తే దానిని బీజేపీ ప్రభుత్వం అడ్వాంటేజీగా తీసుకుందన్నారు. ఏపీపై సవతి తల్లి ప్రేమ చూపించడమే కాకుండా రాష్ట్ర బీజేపీ మమ్మల్ని విమర్శిస్తోందన్నారు. రాష్ట్రాల విషయంలో కేంద్రానిది %--% నో సబ్ కా సాత్, నో వికాస్ , నో విశ్వాస్, నో ప్రయాస్ అన్నారు.

## ఘనంగా స్నేహా సంస్థల చైర్మన్ వివాహ వార్షికోత్సవ వేడుకలు...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా అత్యున్నత పదవికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి, బహుజనులకు సేవ చేయుడానికి స్నేహా సంస్థలను నెలకొల్పి, వారి సమస్యల పరిష్కారానికి, వారి గొంతుకగా నిలవడానికి పలు బహుజన మీడియా సంస్థ లను సైతం స్థాపించిన డాక్టర్ కటికల శివ భాగ్యారావు వివాహ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని స్నేహా సంస్థల కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కటికల దంపతులు కేక్ కట్ చేసి స్నేహా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ తను మొదటిసారి ఇలా వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని , తనకు అర్ధాంగిగా అన్ని విషయాలలో ముఖ్యంగా తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకునే సమయంలో, బహుజనుల ఉద్యమంలో తనకు వెన్నంటి నిలిచిన కటికల స్వర్ణలతకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాను బహుజనుల కోసం చేసే ప్రతీ కార్యక్రమంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు అలాగే స్నేహా సంస్థల కుటుంబ సభ్యులకు, స్నేహా సంస్థల సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్నేహా సంస్థల డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొని శివ భాగ్యారావు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలి



పర్చూరు : ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తెలుగు యువత ఉద్యమించాలని తెలుగుదేశంపార్టీ బాపట్లపార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు.బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాల యంలో తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు ఫారూఖ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాని కి పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి హాజరై ప్రసంగించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాల పట్ల యువత ప్రశ్నించాలన్నారు. తెలుగు యువత తెలుగుదేశం పార్టీకి బలమైన శక్తి అన్నారు. పార్టీకి,ప్రజలకు వారధిగా ఉంటూ, పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి కీలక భూమిక పోషించాలన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు,ముందుచూపుతో పార్టీకి భావి నాయకత్వ అందించేలా తెలుగుయువత కమిటీని రూపొందించారని గుర్తు చేశారు. పార్టీకి యువనాయకత్వాన్ని అందించాలనే సదుద్దేశంతో తెలుగు యువత కమిటీని రూపొందించారన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం,యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు, ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యువత ముందుండాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు తీవ్ర అన్యాయం చేసిందన్నా రు. అమలు కాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన నిరుద్యోగ భృతిని సైతం నిలిపివేసిందన్నారు. నిరుద్యోగసమస్యపై తెలుగుయువత రాజీలేనిపోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.తెలుగు యువత కార్యక్రమాల్లో యువతను ఐక్యంచేసి సంఘటితశక్తిగా మారాలన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రధానకార్యదర్శి దేవతోటి నాగరాజు, రాష్ట్రఉపాధ్యక్షుడు కొమ్మిమహేష్, పార్లమెంట్ అధికారప్రతినిధి కాసినపల్లి శ్యామ్, ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ విష?, చైతన్య,చక్రవర్తి , సాయి, సతీష్, కళ్యాణ్, విగ్నేష్, శ్రీనివాసరావు, కిషోర్‌బాబు, రామకృష?, శ్రీనివాసరావు,లక్ష్మీనారాయణ ,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 5కె రన్




విజయవాడ,ప్రజాపాలన : మీ గుండెను ప్రేమించండి! అనే థీమ్ తో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారు వినూత్నమైన కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఫిబ్రవరి మాసాన్ని మంత్ ఆఫ్ లవ్ గా జరుపుకుంటున్న నేపథ్యంలో లవ్ యువర్ హార్ట్ పేరుతో 5కె రన్ నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈనెల 13న జరిగే ఈ 5కె వాక్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నిర్వహించనున్న 5కె రన్ అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ గుండెను ప్రేమిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని సీపీ కాంతి రాణా టాటా ఆకాంక్షించారు. 13వ తేదీ ఉదయం గం. 7.30లకు బీఆర్టీఎస్ రోడ్డులో జరిగే ఈ 5కె రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. నివాస్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ నేత దేవినేని అవినాష్, డీసీపీ డి. మేరీ ప్రశాంతి, అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ జి. రమేష్ తదితరులు అతిధులుగా హాజరవుతారని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి. శ్రీదేవి తెలిపారు. గుండె ఆరోగ్య సంరక్షణపై అవగాహన కోసం నిర్వహిస్తున్న ఈ 5కె రన్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ శ్రీదేవి కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బిజినెస్ హెడ్ కల్యాణితో పాటు మార్కెటింగ్ హెడ్స్ షకీర్ అహ్మద్, అజీమ్, దినేష్ పాల్గొన్నారు.

## మల్లన్న సేవలో టిడిపి ఎమ్మెల్యేలు



ఒంగోలు : శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవి కుమార్, డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి,మాజీ ఎమ్మెల్యేలు ముత్తముల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి ,టీడీపీ నాయకులు దామచర్ల సత్యలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నాడు డొక్కు సైకిల్... నేడు కార్లు...?

### ప్రభుత్వ టీచర్లు పై టి.కె విశ్వేశ్వరరెడ్డి ఆగ్రహం...




రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి:రాజమండ్రి స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ మరియు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు టి.కె విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ చుక్కారామయ్య లాంటి వారు ఎందరో విద్యార్దులను ఉత్తమ పౌరులకుగా తీర్చి దిద్దారని,ఉపాధి అవకాశాలు పెంపొందించారని, ఉపాధ్యాయులు అందరూ చుక్కా రామయ్యను ఆదర్శంగా తీసుకుని అంకిత భావంతో పనిచేసి వ్యవస్థ అభివృద్దిలో భాగ స్వాములు కావాలని టి.కె విశ్వేశ్వరరెడ్డి పిలుపు నిస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఎంత మందికి ఇంగ్లీషు మాట్లాడటం వచ్చని రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టికె విశ్వేశ్వరరెడ్డి ప్రశించారు. ఇంగ్లీషు మాట్లాడటం రానివారు విద్యార్ధులకు పాఠాలు ఏమి చెబుతారని ,గతంలో బతక లేక బడిపంతులు అనేవారు...డొక్కు సైకిల్ తొక్కుకుంటూ వచ్చేవారు ఇపుడు కార్ల పై వస్తున్నారని, రియల్ ఎస్టేట్, ఫైనాన్సు వ్యాపారాలు మాని విద్యార్దులకు చదువు చెప్పాలని ప్రభుత్వ టీచర్లకు టికె హితవు పలికారు ,ఉద్యోగానికి న్యాయం చేస్తున్నామో లేదో అని గుండెల మీద చేతులు వేసుకుని ఆలోచించండి.ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రభుత్వ టీచర్లకు హెచ్ ఆర్ ఎ అని ఇంకేదో అని అంటున్నారు. అసలు స్కూల్ కి ఎన్ని గంటలకు వెడుతున్నారని, రంపచోడవరం,మారేడు మిల్లి ప్రాంతాలలో ఉద్యోగం చేస్తూ రాజమండ్రిలో నివశిస్తూ ఉంటారు. తొమ్మిది గంటలకు స్కూలు అయితే పదకొండు గంటలకు వెడతారు.తిరిగి మూడగంటలకు బయిలు దేరి ఐదు గంటలకు రాజమండ్రి లో ఉంటారని టెకె విశ్వేశ్వర రెడ్డి తీవ్ర స్దాయిలో మండి పడ్డారు.

## పొన్నూరు పలు దుకాణాల్లో తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీలు



పొన్నూరు ఫిబ్రవరి9( ప్రజా పాలన ప్రతినిధి) :జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణంలో బుధవారం వివిధ వ్యాపార దుకాణాల్లో తెనాలి తూనికలు కొలతల శాఖ సి ఐ .లిల్లీ సిబ్బందితో తనిఖీ చేశారు. పట్టణంలోని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలు, బంగారపు దుకాణాలు, ఎరువుల షాపులు, మార్కెట్లో కూరగాయల దుకాణాలు ముమ్మరంగా తనిఖీ చేశారు. కాటాల లో వ్యత్యాసం ఉన్న నిర్మల గ్యాస్ ఏజెన్సీ , తోటమ్మ గుడి దగ్గర ఉన్న శ్రీ లక్ష్మీ నాగార్జున ఫెర్టిలైజర్స్ షాపులలో తూనికలు కొలతలు వ్యత్యాసం ఉందని అపరాధ రుసుం విధించి హెచ్చరించారు. తూనికల కొలతల లో వినియోగదారులను మోసం చేస్తే షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. స్థానిక కార్యాలయంలో సంబంధిత పత్రాలు తీసుకుని అనుమతితో అమ్మకాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి డివిజన్ తూనికలు కొలతల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలను తనిఖీ చేసిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ నజ్మా ఖాతూన్



పొన్నూరు ఫిబ్రవరి9( ప్రజా పాలన ప్రతినిధి) :జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాపట్ల ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నజ్మా ఖాతూన్ బుధవారం మండల పరిధి పెద్ద ఇటికంపాడు, మాచవరం గ్రామాలలోని ఉర్దూ పాఠశాలను తనిఖీ చేశారు. ఉర్దూ భాష అభివృద్ధికి ప్రభుత్వం అనేక మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆమె అన్నారు. విద్యార్థుల విద్యార్థి విద్యా సానాభివృద్ధి ని ఆమె పరీక్షించారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన తనిఖీ తదితర అంశాలను పరీక్షించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థుల శాతం మరింత పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ కు కాబినెట్ హెూదా

### మహాబోధి శుభాకాంక్షలు



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 09: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు చైర్మన్ గా శ్రీ మారుమూడి విక్టర్ ప్రసాద్ ను నియమించడం జరిగింది. ఈ పదవికి కాబినెట్ హెూదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని, మహాబోధి సాహిత్య వేదిక అధ్యక్షులు కృష్ణమూర్తి స్వాగతిస్తూ, ప్రభుత్వాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ .విక్టర్ ప్రసాద్ కు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా వారికి మూడు విజ్ఞపణలు సమర్పిస్తున్నాము : 1) రాష్టంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను పటిష్టంగా అమలు చేయాలి.
2) ఎస్సీ, ఎస్టీ లపై ఇటీవల పెరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, అత్యాచారాలు, హత్యలను పూర్తిగా నిరోధించి, దోషులను కఠినంగా శిక్షించాలి, 3) ఎస్సీ, ఎస్టీ బాధితులకు ప్రభుత్వ సహాయం తక్షణమే అందేలాగా ఉత్తర్వులు ఇవ్వాలి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చట్టబద్ధంగా అన్నివిధాలా రక్షణ కల్పించాలని..చైర్మన్ గా విధులలో నిబద్ధతతో, ఎస్సీ, ఎస్టీ ల సంక్షేమం పట్ల ఆదర్శంగా, నిశపక్షపాతంగా పనిచేయాలని మహాబోధి విజ్ఞప్తి చేస్తోంది.

## డాక్యుమెంటేషన్ పై మున్సిపల్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం

పొన్నూరు ఫిబ్రవరి9( ప్రజా పాలన ప్రతినిధి) జగనన్న సంపూర్ణ గృహ హక్కు చట్టం ఓ టి ఎస్ పథకంపై మున్సిపాలిటీలోని 17 సచివాలయ పరిధిలోని సిబ్బందితో పాటు హౌసింగ్, మున్సిపల్ సిబ్బంది కి ఒకరోజు శిక్షణా కార్యక్రమం పొన్నూరు పురపాలక సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డాక్టర్. ఎన్. రాధ పాల్గొని మాట్లాడుతూ సచివాలయంలోని హౌసింగ్ సిబ్బందితో వీఆర్వోలు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓ టి ఎస్ పత్రాలను పూర్తి నగదు చెల్లించిన లబ్ధిదారులకు తప్పులు లేకుండా పత్రం అందించేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. తాసిల్దార్ రత్నం మాట్లాడుతూ ఓటీఎస్ పథకాన్ని నూరు శాతం అమలయ్యేలా సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఓ టి ఎస్ పథకంలో నగదు చెల్లించిన లబ్ధిదారుల పేర్లను ఎప్పటికప్పుడు కార్యాలయానికి తెలియజేయాలని కోరారు.

# బాలికలు చదువుతో పాటు - ఆరోగ్య అవగాహన మరియు సానిటరీ నాప్కిన్ పంపిణి

విశాఖపట్నం: ప్రజాపాలన ప్రతినిధి: సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆశా జ్యోతి హ్యాండి క్యాప్పెడ్ వెల్ఫేర్ సొసైటీ వారి సహకారంతో విశాఖపట్నం చిన్నగద్దలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉన్న 250 మంది బాలికలకు సానిటరీ నాప్కిన్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య ఆతిధిగా విచ్చేసిన ప్రముఖ మోటివేషన్ స్పీకర్ శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ యుక్త వయసులో వస్తున్న బాలికలకు రుతుక్రమం సర్వ సాధారణం కానీ ప్రతి ఒక్క బాలిక రుతు క్రమ సమయంలో పరి శుభ్రంగా ఉండాలని లేకుంటే చాలా అనారోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. రుతు క్రమ సమయంలో మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. పూర్వం ఐతే చాలా మంది మహిళలు మరియు



బాలికలు రుతుక్రమం గురించి బయట చెప్పు కోవడానికి కూడా చాలా ఇబ్బంది పడేవారు అలాగే రుతు క్రమ సమయాల్లో వస్త్రం వాడే వాళ్ళు దీని వల్ల కూడా చాలా అనారోగ్య సమస్యలు వచ్చేవి కాబట్టి ప్రతి ఒక్క మహిళ రుతు క్రమం పై అవగాహన కలిగి ఉండాలి అని తెలుపుతూ. సిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ బాలికలకు సానిటరీ నాప్కిన్ అందజేయడం చాలా అభినందనీయం అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి సుజాత మాట్లాడుతూ రుతు క్రమ సమయంలో 5 రోజులు పాటు బాలికలు చాలా ఆసౌకర్యం గురై స్కూల్ కి మరియు కాలేజీ కి కూడా రావడానికి ఇష్టపడటం లేదు. మా గురుకుల పాఠశాల నందు అందరూ కూడా పేద పిల్లలు వీరి అందరికి కూడా ప్రతి నెల ఎంతో అవసరం ముందు కూడా సిర్డ్స్ సంస్థ వాళ్ళు మా పిల్లల్ని గుర్తించి వారికి సానిటరీ పాడ్స్ ఇవ్వడం జరిగింది. దీని వలన పిల్లల హాజరు శాతం కూడా పెరింగింది. ఇలాంటి కార్యక్రమాలు మర్రిని చేయాలి అని మా పాఠశాల ద్వారా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ విశాఖజిల్లా కోఆర్డినేటర్ అధ్యక్షురాలు భాను మాట్లాడుతూ సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ పేద వారికి వివిధ కార్యక్రమాలు చేస్తున్నాము అందులో బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమం ద్వారా బాలికలకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేస్తున్నాము అని తెలుపుతూ. ప్రభుత్వ పాఠశాల నందు చదువుకునే పిల్లలు నెలసరి సమయంలో నాప్కిన్ కొనుకోలేక చాలా ఇబ్బంది పడుతూ దుస్తులు వాడుతూ పాఠశాలకు వెళ్లకుండా ఉండడం గమనించి. నెలసరి సమయంలో ఏ ఒక్క బాలిక కూడా ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించి ఆరోగ్యం పై అవగాహన మరియు సానిటరీ నాప్కిన్ వాడటం వలన కలిగే ఉపయోగాలు గురించి తెలపడం జరుగుతుంది. అలాగే ప్రతి ఒక్క బాలికకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఎ ఒక్క బాలిక కూడా రుతుక్రమం ద్వారా అనారోగ్య సమస్యల బారిన పడకూడదు అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ కూడా వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంనకు సహకారం అందించిన ఆశా జ్యోతి హ్యాండి క్యాప్పెడ్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి మాధవి లతకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం 250 మంది పిల్లలకు పదివేలు విలువ గల సానిటరీ నాప్కిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థిలు సిర్డ్స్ సంస్థ వాలంటీర్స్ రాంకుమార్, శ్రీవిద్య, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చమనడం తప్పా..?

### రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :సీయం జగన్మోహనరెడ్డి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై అక్కసుతో ఆరోపణలు చేస్తున్నారని,చంద్రబాబు ఎక్కడా సమ్మె కోరుకోలేదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లు తీర్చమన్నారని అయన అన్నారు. ఉద్యోగులు సమ్మె విరమిణ వారి అంతర్గత విషయమని. ఉద్యోగులు అందరినీ ఒప్పించాల్సిన భాధ్యత సంఘ నేతలది ప్రభుత్వానిదని వివరించారు. చంద్రబాబు నాయుడిని తిడితే ఆనందించేదీ సీయం జగన్మోహనరెడ్డేనని, బీసిలను గౌరవించేది చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీయేనని బండారు తెలిపారు. జడ్జీలు నియామకంపై చంద్రబాబు నాయుడుగారిని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రపతి, లోకసభ, శాసనసభ,శాసనమండలి అధిపతులు నియామకంలో అణగారిన వర్గాలు, మైనార్టీలకు వెన్నంటి నిలిచిన వారు చంద్రబాబు నాయుడుఅని బలహీన వర్గాలు తెలుగు దేశం పార్టీకి పెట్టని కోటని జగన్మోహనరెడ్డి ప్రభుత్వం చేసే బురద రాజకీయాలును తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు.

## రైతులకు ఎటువంటి యూరియా కొరత లేకుండా చూడాలి

### రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్



రాజమహేంద్రవరం (రూరల్ )ప్రజా పాలన ప్రతినిధి:కడియం మండలం కు సంబంధించి రైతులకు ఎటువంటి యూరియా కొరత లేకుండా చూడాలని రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గ వ్యవసాయ శాఖ అధికారులును ఆదేశించారు.కడియం మండలం లో వ్యవసాయ రైతులకు యూరియా అందరికి అందే విధముగా మరియు ఎటువంటి కొరత లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ కుమార్ రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ కోరారు.వ్యవసాయ శాఖ జేడీ విజయ్ కుమార్ మాట్లాడుతూ యూరియా నిల్వలు మండలం కు సరిబడిగా ఉన్నాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. జేడీ విజయ కుమార్ తక్షణం స్పందిస్తూ ఈ రోజు కడియం సొసైటీ కి 20 టన్నుల మరియు మురముండ సొసైటీ కి 20 టన్నుల యూరియా ను పంపించారు.మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ మాట్లాడుతూ ఆ గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిచడం జరుగుతుందని తెలియజేసారు. ముందస్తుగా చర్యలు చేప్పట్టిన రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ కడియం మండలం రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి




నరసాపురం, ఫిబ్రవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బిసి సంఘాల నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నరసాపురంను జిల్లా కేంద్రంగా చెయ్యాలని నినాదాలు చేస్తూ స్థానిక శివాలయం సెంటర్ నుండి భారీ ఎత్తున ప్రదర్శనగా బయలుదేరి అంబేద్కర్ సెంటరుకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం నరసాపురంలోనే ఏర్పాటు చెయ్యాలని దీనికోసం ఉద్యమాన్ని రాబోయే రోజులలో మరింత ఉదృతం చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లా కేంద్రం నరసాపురంలోనే ఏర్పాటు చెయ్యాలని ఆయన డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం, నాయిబ్రాహ్మణ సేవాసంఘం, విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం, యాదవ సంక్షేమ సంఘం, రజక సంక్షేమ సంఘం, గౌడ సంక్షేమ సంఘం, శెట్టిబలిజ సంక్షేమ సంఘం, దేవాంగ సంక్షేమ సంఘం, పద్మసాలి సంక్షేమ సంఘం నాయకులు ముద్దాడ గణేష్ భవానీ, నాగిడి నాగేశ్వరరావు, కట్టుంగ నరేష్, చిటికెల రాంమోహన్, పట్నాల జగన్, కనితీ రమేష్, అనుపోజు బాబ్జి, కైలా వీర్రాజు, రాజులపూడి సుదీర్, అర్దాని శ్రీనివాస్, కడలి దొరబాబు, దొంగ మురళి, కొప్పాడ సత్యనారాయణ, ఆముదలపల్లి వెంకటాచార్యులు, కొల్లు దుర్గారావు, వాకలపూడి అప్పారావు, వాటాల శేఖర్, పాలకోటి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలరక్షణ కే హిజాబ్ - మత సంప్రదాయాలను గౌరవించాలి



రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి:హిజాబ్ అనేది మహిళల రక్షణకు నిర్దేశించబడినదని షేక్ నిజాం తెలియజేశారు. ఈ అంశంలో రాజకీయం చేయడం తగదని దీని ద్వారా మహిళల ఆత్మ రక్షణకు సంబంధించి ఎదురయ్యే అనేక పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మన స్వతంత్ర భారతదేశంలో 70 కంటే అధికంగా కులాలు, మతాలు ఉన్నాయి. వారి వారి ఆచార వ్యవహారాల ప్రకారం వారి జీవనం సాగించేందుకు అవకాశాలను కల్పించింది. ఆచార వ్యవహారాలను అడ్డుకునేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం. హిజాబ్ ధరించడం ద్వారా అమ్మాయి, మహిళ తన మత ఆచారాన్ని పాటిస్తుంది. తను పరాయి వ్యక్తికి తన ముఖాన్ని చూపించరాదనే నిబంధన ఇస్లాం బోధిస్తుందనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. తన తలను ముఖాన్ని చూపించకూడదు అనే నిబంధన కేవలం ఒక సామాజిక వర్గం లోనేలేదు అనేక సామాజిక వర్గాలు, కులాలు వీటిని ఆచరిస్తున్నాయి. మదర్ థెరిసా లాంటి వారు కూడా మత సాంప్రదాయాలను జీవితకాలమంతా పాటిస్తున్నారు అని తెలిపారు. బైబిల్ లో కూడా ప్రతి మహిళ తన తలను ఒక వస్త్రంతో కప్పి ఉంచమని బోధిస్తోంది. మదర్ మేరీ కూడా తన తలను కప్పి ఉంచే ఉంటుంది. వేదాలలో కూడా తలను కప్పి ఉంచాలని ఆదేశాలు ఉన్నాయి. సిక్కులు తన తలను పగడి ధరించడం ఆనవాయితీగా ఉంది. హిందువులు నుదుటి పై బొట్టు, క్రైస్తవులు సిలువను వేసుకోవడం ఆచారంగా కొనసాగుతోంది. కొన్ని ఆచారవ్యవహారాలను హరించాలని చూడడం ఏ మాత్రం సబబు కాదు. . కర్ణాటక రాష్ట్రంలో దీనిని అడ్డుకునేందుకు చేస్తున్న విధానాలను విరమించుకోవాలని కోరారు. ఎన్నో యుగాలుగా వస్తున్న మత సాంప్రదాయాలను అడ్డుకోవాలని అనుకోవడం సబబు కాదు. దీనిని వారు విరమించుకోవాలని కోరారు.

## జిల్లాల విభజన ల పై అఖిలపక్షం వెయ్యండి




విజయవాడ : ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇరవై ఆరు జిల్లాలు చేయడం అదేవిధంగా ఆ జిల్లాలోని స్థానిక సమస్యలను గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అఖిలపక్షం వేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కోరారు.బుధవారం పాత్రికేయుల సమావేశం అనంతరం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు రాష్ట్ర పార్టీకి రాష్ట్ర పార్టీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా విభజన పై ప్రజా సంఘాలు ,రాజకీయ పార్టీలు అఖిలపక్షం ఏర్పడి ఆందోళన జరుగుతున్నాయని ఈ ఆందోళన లను చల్లార్చాలంటే జిల్లాల వారీగా కలెక్టర్లు చొరవ తీసుకుని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలన్నారు లేకుంటే రాజకీయాలకతీతంగా ప్రజల్లో గందరగోళం ఏర్పడుతుందన్నారు .సిపిఐ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు అఖిలపక్షం గా ఏర్పడి ఆందోళన జరుగుతున్నాయన్నారు.రంపచోడవరం నియోజకవర్గాన్ని పాడేరు లో కలపడం అది 450 కిలోమీటర్ల దూరం కావడం అమాయక గిరిజనులు మానసిక ఆందోళన పడుతున్నారు కాబట్టి రంపచోడవరం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని మధు కోరారు.కోనసీమ జిల్లానుడాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణ చేయాలన్నారు గోకవరం మండలం ,ఆలమూరు మండలం రాజమండ్రి లో కలపాలని డిమాండ్ చేశారు

## సారా కేసుల్లో ముద్దాయిల అరెస్ట్ ....



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి) :తూర్పు గోదావరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ యమ్. రవీంద్ర బాబు , మరియు %బాజుదీ% అడిషనల్ ఎస్పీ రమ దేవి ఆదేశాల మేరకు నాటు సారాయి తయారీ నియంత్రణా భాగంగా కొత్తపేట స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ వారు గత 3 రోజులుగా జరిపిన స్పెషల్ డ్రైవ్ లో, సర్కిల్ పరిధిలోని 15 మంది పాత సారా ముద్దాయిల్ని అరెస్ట్ చేసినట్లు కొత్తపేట ఎస్.ఈ.బి. సి.ఐ. శ్రీనివాస్ తెలియచేశారు. స్పెషల్ డ్రైవ్ లో ఎస్.ఐ. సతీష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ మన బాధ్యత: శాసనసభ్యులు అంబటి



సత్తెనపల్లి, ప్రజాపాలన :వ్యర్థాల నిర్వహణ మన బాధ్యతని, స్వచ్ఛ సత్తెనపల్లి సాకారం దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలనిశాసనసభ్యులు అంబటిరాంబాబు పేర్కొన్నారు. బుధవారం 26 వ వార్డు కౌన్సిలర్ శిరిగిరి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. వ్యర్థాల నిర్వహణపై గృహిణులకు స్పష్టమైన అవగాహన కలిగిన తర్వాత పంపిణీ చేయాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు. కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, స్వచ్ఛత, వ్యర్థాల పునర్వినియోగం పై శాసన సభ్యులు వారి స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుంటున్న ఏకైక నియోజకవర్గం మనదేనన్నారు. ప్రజలు భాగస్వామ్యం అయితేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. . దాతల సహకారంతో శాసన సభ్యులు వారి ఆలోచనల మేరకు వీటిని అందిస్తున్నామని వివరించారు. అనంతరం స్థానిక వార్డు నాయకులు శిరిగిరి వెంకటరావు ఆధ్వర్యంలో మహిళలకు రెండు రకాల డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, నాయకులు పెద్దింటి వెంకటేశ్వర్లు, ఆకుల రమేష్, న్యాయవాదులు శివనాగేశ్వరరావు,తుమ్మల వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున రెడ్డి , సచివాలయ సిబ్బంది, వాలంటియర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 10, ఫిబ్రవరి 2022


## ఇష్టారాజ్యానికే 'కొత్త రాజ్యాంగం'

తాను నడచి వచ్చిన ప్రజాస్వామ్య దారు లను ఇతరులకు లేకుండా చెరిపివేయడం, తాను ఎక్కిన అందలాలు వేరెవరూ ఎక్కకుండా అడ్డుకోవడం తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సహజ లక్షణం. తన ఎదుగుదలకే కాదు, తనలాగా కోట్లాది మంది భారతీయ పౌరులకు నీడనిచ్చే కల్పవృక్షం వంటి రాజ్యాంగం విషయంలోనూ ఆయన వైఖరి అదే! తన అధికారాన్ని, నియంతృత్వాన్ని, ఏకపక్ష నిర్ణయాలను, ఒంటెద్దు పోకడలను ప్రశ్నించి, నిలదీసే అధికారాన్ని పౌరసమాజానికి ఇచ్చే 'రాజ్యాం గం' ఇప్పుడున్న విధంగా ఉండటం ఆయనకు సుతారమూ నచ్చదు. ఇంకో రాజ్యాంగం కావాలి. తన దొరతనానికి ఛత్రం పట్టే రాజ్యాంగం కావాలి. విద్యార్థులు, ఉద్యోగులు, సకల జనులు కలిసి ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేస్తే వచ్చిన మన తెలంగాణ ఏర్పడింది కూడా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్%--%3 ప్రకారమని కేసీఆర్?కు తెలియదా? మీరు ఇప్పుడు కూర్చొని మాట్లాడుతున్న ఆ కుర్చీని ఇచ్చింది కూడా భారత రాజ్యాంగమే అని మీకు తెలియదా కేసీఆర్? డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ భారతదేశం కన్న ముద్దుబిడ్డ అని, ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పొగిడారు కదా! మరి అవన్నీ ఉత్త గాలిమాటలేనా? కేసీఆర్ అనే వ్యక్తి ఒడ్డుకు చేరిన తర్వాత తెప్ప తగలేసే రకమని ఇప్పుడు అందరికీ తెలిసిపోయింది. ఏ రాజ్యాంగం ద్వారా తాను ఎమ్మెల్యే అయ్యారో, ముఖ్యమంత్రి పదవికి ఎదిగారో... అదే రాజ్యాంగం అనే తెప్పను తగలబెట్టాలనుకుంటున్నారు. ఎందుకంటే అదే రాజ్యాంగాన్ని ఉపయోగించుకొని, అదే రాజ్యాంగం కల్పించిన హక్కుల అండతో తనలాగ ఇంకెవ్వరూ అధికారంలోకి రావద్దు. తనను ప్రశ్నించే గొంతులు ఉండొద్దు. తనకు ఎదురు తిరిగే ప్రతిపక్షాలు ఉండొద్దు. తనపై తిరుగుబాటు జెండా ఎగరేసే ప్రజలు ఉండొద్దు. అంతిమంగా తన చేతుల్లో నుంచి అధికారం, పదవి పోవద్దు. తరతరాలు కల్వకుంట్ల కుటుంబమే రాజ్యమేలాలి. ఇది జరగాలంటే ఇప్పుడున్న రాజ్యాంగాన్ని లేకుండా చెయ్యాలి. తమరు ఎన్ని మాయ మాటలు చెప్పినా విని నమ్మడానికి ఇది ఒకప్పటి తెలంగాణ కాదు. మారిన తెలంగాణ. ఇప్పుడు కొత్త రాజ్యాంగం అవసరం దేశానికి లేదు. తన పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను కంటికి కనిపించకుండా చెయ్యడానికి కేసీఆర్‌కే కొత్త రాజ్యాంగం కావాలి. దళితులను, బీసీలను రాజకీయంగా అణగదొక్కడానికి, నచ్చిన జీవోలు ఇచ్చుకోవడానికి, ఇష్టారాజ్యంగా భూములు కబ్జా చేసుకోవడానికి, కుటుంబ పాలనను కొనసాగించడానికి కేసీఆర్‌కే కొత్త రాజ్యాంగం కావాలి. మారుతున్న పరిస్థితులు, కాలాన్ని బట్టి ఏమైనా నిబంధనలను సవరించాల్సిన అవసరం వస్తే ఆర్టికల్ 368 ద్వారా మార్చుకునే వెసులుబాటును మనకు రాజ్యాంగమే కల్పించింది. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇలా ఎన్నోసార్లు సవరించుకున్నాం కూడా. ఈ విషయం కేసీఆర్‌కి తెలియదా? ఎనభై వేల పుస్తకాలు చదివానని చెప్పుకునే కేసీఆర్ మరి రాజ్యాంగం ఒక్కటే చదవలేదా? రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని, 1973లో జరిగిన 'కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' కేసులో 13మందితో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పుని ఈ సందర్భంగా గుర్తుచేయాలనుకుంటున్నాను. అలాంటి సుప్రీంకోర్టు తీర్పుని కాదని సీఎం కేసీఆర్ రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని దాటి, మొత్తంగా రాజ్యాంగాన్నే మార్చాలని బహిరంగంగా మాట్లాడటం అంటే దేశ అత్యున్నత న్యాయస్థాన తీర్పును వ్యతిరేకించడమే. న్యాయస్థానాలే దీనిని సుమోటోగా స్వీకరించి కేసీఆర్ మీద కోర్టు ధిక్కరణ కేసుని నమోదు చేయాలి. ప్రజల బాగోగులను చూడటానికి కనీసం సచివాలయానికి కూడా రాని ఈ ముఖ్యమంత్రి కోరుకునే కొత్త రాజ్యాంగంలో జనజీవనం ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. వారాల తరబడి ఆర్టీసీ కార్మికులు నడి రోడ్లపై సమ్మె చేస్తుంటే పట్టించుకోని ఈ దయలేని ముఖ్యమంత్రి కోరుకునే కొత్త రాజ్యాంగంలో కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో ఊహించుకోండి. ఏడేండ్ల నుంచి పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితిలో కేసీఆర్ కోరుకున్న కొత్త రాజ్యాంగం వస్తే అందులో విద్యా హక్కులు, విద్యార్థుల చదువులు ఎలా ఉంటాయో ఊహించుకోండి. దళితుడినే తెలంగాణకు ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తా నని, దళితబంధు సాయం చేస్తానని, మాట మీద మాట తప్పుతూ మోసం చేసిన ఈ కేసీఆర్ రాసే కొత్త రాజ్యాంగంలో దళితులకు ఇంకెన్ని మోసాలు జరుగుతాయో ఊహించుకోండి. ఋణమాఫీ చేయకుండా, గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతన్నల ఉసురు పోసు కుంటున్న కేసీఆర్ కొత్త రాజ్యాంగం ద్వారా రైతన్నలను ఇంకెలాంటి పరిస్థితికి దిగజారుస్తారో ఆలోచించండి. దగా పడ్డ నిరోద్యోగిని, తల్లడిల్లుతున్న రైతు గుండెను, ఇల్లు లేని పేదలను, ఉద్యోగాలు కోల్పోయిన ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని, అమరవీరుల కుటుంబాలను అడిగితే చెప్తారు కేసీఆర్ కొత్త రాజ్యాంగం ఎలా ఉంటుందో! రాజ్యాంగం మార్చాలన్న కేసీఆర్ దుర్బుద్ధి ఏంటో యావత్ తెలంగాణకు అర్థమైపోయింది. కేసిఆర్ లాంటి నియంతను గద్దె దించడానికి దళిత బహుజనులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు... ఇలా సకల జనులంతా కలిసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తితో, బీజేపీ బాటలో తిరుగుబాటు జెండా పట్టుకొని ఉప్పెనలా కదులుతున్నారు. సిద్ధంగా ఉండండి, ఇప్పుడు మారాల్సింది రాజ్యాంగం కాదు. కేసీఆర్ రాచరిక పాలన, నియంతృత్వపు పోకడ, కుటుంబ ఆధిపత్యం... ఇవీ తక్షణం మారాల్సినవి. తెలంగాణ ఉద్యమంలో కె.చంద్రశేఖరరావు దళితులకు అనేక హామీలు ఇచ్చారు. స్వరాష్ట్రం ఏర్పడితే దళిత ముఖ్యమంత్రి అని ఉద్యమ సమయంలో ఊదరగొట్టారు. రాష్ట్రం ఏర్పడగానే తానే ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత దళిత, గిరిజన పేదలకు ఉచితంగా మూడెకరాల భూమి ఇచ్చి, బోరు వేయించి మరీ వ్యవసాయం చేసుకునేందుకు టీఆర్ఎస్ సర్కార్ సహకారం అందిస్తుందని చెప్పి ఆ పథకాన్ని అటకెక్కించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ నిధులు సవ్యంగా అమలుకాగా, కేసీఆర్ ఏలుబడిలో మాత్రం సబ్‌ప్లాన్ నిధులు బడ్జెట్ కేటాయింపులు, కాగితాలకు పరిమితమై పక్కదారి పడుతున్నాయి. దళితుల సంక్షేమాన్నేకాదు వారి రక్షణ గురించి కూడా పట్టించుకోవడం లేదు. రాష్ట్రస్థాయిలో వారిపై జరుగుతున్న వేధింపులకు సంబంధించిన అంశాల పరిశీలనకు విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సమావేశం ముఖ్యమంత్రి అధ్యక్షతన సంవత్సరానికి రెండు పర్యాయాలు జరగాలి. కాని ఒక్కసారి కూడా ఈ సమావేశం జరప లేదు. ఇక జిల్లా స్థాయిలో కలెక్టర్ ఛైర్మన్‌గా అటువంటి కమిటీలు ఏర్పాటు చేసి, మూడు నెలలకు ఒకసారి సమావేశాలు జరపాలి. షెడ్యూల్డ్ కులాలు, తెగలపై జరిగిన నేరాలకు సంబంధించి పోలీస్ స్టేషన్‌లలో కేసుల నమోదు అంతంత మాత్రమే ఉండగా, నమోద్కెన కేసులలో కూడా తగురీతిలో దర్యాప్తు జరగడం లేదు. తెలంగాణ ఏర్పడిన 2014 నుంచి రాష్ట్రంలో ఆ విధమైన కేసులు 12,000కు పైగా నమోదు కాగా, వాటిల్లో 7000 వరకు కేసులు పరిష్కారం కాలేదు. రాష్ట్రంలో పది నెలలుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ పని చేయడంలేదు. హుజూరాబాద్ ఉపఎన్నిక నేపథ్యంలో దళిత ఓట్లను రాబట్టుకోవడం కోసం దళితబంధు పథకాన్ని ప్రకటించారు. ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున నగదు పంపిణీ చేస్తామని అన్నారు. ఎన్నికల నిబంధనల వలన ఆ పథకాన్ని అమలు పరచలేకపోతున్నామని, ఎన్నికలు అయిపోగానే రాష్ట్రమంతా అమలు చేస్తామని కబుర్లు చెప్పారు. దీనికి 2021-22 బడ్జెట్‌లో రూ.1000 కోట్లను కేటాయించినా, ఈ పథకాన్ని సీఎం దత్తత గ్రామమైన వాసాలమర్రిలో ప్రారంభించి 70 కుటుంబాలకు దళితబంధును అమలు చేయడం గమనార్హం. తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంలో 18 వేల కుటుంబాలకు పథకాన్ని వర్తించేలా సన్నాహాలు చేసి ఎన్నికల నేపథ్యంలో లబ్ధిదారుల అకౌంటులో వేసిన డబ్బులు నిలిపి నాటకాలు ఆడారు. ఎన్నికల కోసమే అక్కడ దళితులందరికీ పథకం ఇస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితుల సంగతేందని బీజేపీ నిలదీయడంతో నాలుగు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో నాలుగు మండలాలను ఎంపిక చేసి నిధులు కేటాయించారు. ఈ పథకంలో లబ్ధిదారుల ఎంపిక బాధ్యత జిల్లా అధికారులకు అప్పగించడంతో అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం ఉండదని అంతా పారదర్శకంగా జరుగుతుందని భావించారు. కానీ, తాజాగా లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను సీఎం కేసీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులకు అప్పగించారు. తద్వారా తమ పార్టీ నేతలకు నిధులను కైవసం చేసుకొనే అవకాశం ఇస్తున్నారు. ఇటువంటి అరాచకాలు నిరాఘాటంగా జరిపించుకునే దురుద్దేశమే రాజ్యాంగం మార్చాలన్న కేసీఆర్ వింతవాదం వెనక ఉన్న బహిరంగ రహస్యం. దళితుల పట్ల ప్రభుత్వ సవతి తల్లి ప్రేమను తెలంగాణ ప్రజలంతా గమనించాలి.

# స్వ'మత ' మూర్తి!




**గురుశిష్యుల సంభాషణ :**

**శిష్యుడు :** గురూజీ, ఏమిటీ మన తత్వంలోకి కొత్త భాష ప్రవేశించింది?

**గురువు :** అదేంటి శిష్యా, ఏమిటది?

**శిష్య :** ఇప్పుడు మనం ముచ్చింతల్ కు పోతున్నాం కదా, అక్కడ సమతా మూర్తిని సందర్శించటానికే కదా! ఇప్పటిదాకా ఏ దైవదర్శనం వెళ్లినా ఆయా దేవతల స్ఫూర్తి గురించే వెళ్లే వాళ్ళం కదా.. మరీ ఇప్పుడేంటి గురూజీ సమతా మూర్తి పేర వెళ్తున్నాము?



**గురు :** ఒరే శిష్యా నీ ప్రశ్నలు నిజమేరా, కానీ ఇక్కడ ఓ ప్రత్యేకత వుందిలే, మతాలన్నీ సమానం, మనుషులంతా దేవుడిదృష్టిలో ఒక్కటే అనే ప్రచారంలో భాగంగానే ఇలా నామకరణం చేశారు... సమతా అంటే సమానం అని అర్థం కదా! ఈ సమానత్వం అనేది అందరూ తెలుసుకోడానికి, అయినా ప్రతిదీ ఇలా అడగటం ఏం బాగోలేదురా శిష్యా!

**శిష్య :** క్షమించాలి స్వామీ, ఏవైనా సందేహం ఉంటే ఎప్పటికప్పుడు గురువులు, పెద్దలవద్ద నివృత్తి చేసుకోవాలని తమరే సెలవిచ్చారు కదా! అందుకే అడిగాను గురూజీ, అయినా ఈ పేరేంటో కొంత తేడాగా ఉండ్లేదా గురూ,

**గురు :** అరే, భలే అడిగావురా! అయిన చెబుతా విను.. ప్రపంచంలో వచ్చే మార్పులన్నీ ఈ మధ్య మనదేశంలో కూడా వచేస్తున్నాయి కదా! ఇక్కడే మనకో లోపం వుంది, ఆ లోపాల నవరింపులో భాగంగానే ఇలాంటి ప్రయత్నం. అంతేరా!

**శిష్య :** అంటే ఇది భలేచిత్రంగా వుంది గురూజీ, అయినా మన భక్తి మార్గానికి ఈ సమత కు సంబంధం ఏంటీ.. అదెలా సంవరింపు అవుతుంది..

**గురు :** ఒరేయ్ ప్రశ్న మీద ప్రశ్నలేస్తున్నావ్.. నీమాటల్లో ఎక్కడో తేడా కన్పిస్తోంది, సందేహాల నివృత్తి అంటే ఇదేనేమిట్రా? గతంలో శిష్యులకు ఇలా ప్రశ్నించే అవకాశం లేదుకదా.. నీవేంట్రా ఈ ఒక్కపదాన్ని పట్టుకుని నన్నిలా ప్రశ్నలతో చంపేస్తున్నావ్,

**శిష్య :** క్షమించు గురూజీ! అదేం లేదు, ఈ రోజుల్లో భక్తి జ్ఞానవిద్యతో బాటు బాహ్య విషయాలు చదువుకున్నాం కదా, మరీ సమతా పదం అనేది మీరు నేర్పిన భక్తి తత్వంలో లేకపోగా, ఇప్పుడేమో ముచ్చింతల్ లో ఏకంగా మన భక్తి మార్గంలో ఈ సమత బోధలేంటి స్వామీజీ?

**గురు :** రేయ్ నీవు చాలా లోతైన చిక్కుప్రశ్న అడిగావు, నన్నే ఇబ్బంది పెడుతున్నావు, వెధవా, చెప్పేదాకా వదిలేలా లేవు నీవు.

**శిష్య :** క్షమించు స్వామీ, నిన్నటికి నిన్న మన మత పెద్దలు కులాలు ఉండాలని, వారి వృత్తులు వారే చేయాలని సెలవిచ్చారు. మరిప్పుడు మనం సమతమూర్తి అని వెళుతున్నాము.. ఇక్కడే నాకు అర్థం కాని విషయం గురూజీ!

**గురు :** ఓహో, అదా నీ సందేహం.

**శిష్య:** ఇప్పటికిదే గురూజీ, సమతా అంటే అర్థం భక్తికి భిన్నం కదా, ఈ రెండింటికీ ఎలా సయోధ్య కుదురుతుందో సెలవివ్వండి.

**గురు :** అరే శిష్యా, చాలా సింపుల్ గా చెబుతాను, దేవుడు,భక్తి అనేది పవిత్రం, అది బ్రాహ్మణవశం, బ్రాహ్మణ వంశం మాత్రమే నిర్వహించాలి, అలాంటిది ఒక వైపు తారుమారౌతూంది, మరో వైపు దానికే ప్రమాదం వస్తోంది. ఈ క్రమంలో జరిగిన పరిణామలే ఈ రెండు సంఘటనలకు మూలం.

**శిష్య:** మళ్ళీ రెండు సందేహాలు తారుమారు, ప్రమాదం అనేవి , వీటి అర్థం ఏంటీ గురుదేవా!

**గురు** : శిష్యా, నీవు అనవసర ప్రశ్నలతో నన్ను ఇబ్బంది పెడుతున్నవురా! సరే చెబుతా విను.. తారుమారు అంటే ఇవ్వాళ నేనూ రేపు నువ్వే కదా ఈ అర్చకం వగైరా నిర్వహించేది. అదే రేపటి రోజు కాకుండా ఇవ్వాలే నావృత్తికే ముప్పు వచ్చేట్లుంది. ఇందులోకి శూద్రులు కూడా వచేస్తున్నారు తారుమారు అంటే ఇదేరా, ఇక రెండోది, ప్రమాదం, ఇక్కడ బ్రహ్మనేతర కులాలన్నీ దేశ విదేశీ విద్యల్లో ముందుకెళ్తున్నారు కదా.. అక్కడే ప్రమాదం వస్తోంది, వాళు ళ చదివి ఉద్యోగాలు చేస్తే పోనిలే అనుకోవచ్చు.. కానీ, అక్కడి చదువులు, సంస్కృతి పరిజ్ఞానం అన్నీ కలసి, వారంతా భారతీయ సనాతన సంప్రదాయాలకు విరుద్ధంగా మతాలకు భిన్నంగానో, మత రహితంగానో మరో రకంగానో వీళ్ళు తయారై, బ్రహ్మణీయతకు వ్యతిరేకంగా తయారౌతున్నారు. ఈ ప్రమాదం నుండీ మనల్ని మనం రక్షించుకుంటూ, మన ధర్మం కాపాడుకొనే ప్రయత్నంలో భాగమే ఈ సమతామూర్తి ప్రయోగం రా శుంఠా! ఇప్పుడు, సమతా అంటే ఇదేదో ఓ అద్భుతం అంటూ దేశ విదేశాల్లో ప్రచారం జరుగుతుంది చూడు. అయినా వాళ్లకేం తెలుస్తాయి, మన లోగుట్టులు.

**శివ్య :** సృష్టిలో మానవులంతా సమానమేనని మనం కూడా పండుగలు, ఉత్సవాళ్ళో చెబుతుంటాం, అందరూ బాగుండాలనే కదా కోరుకునేది. "సర్వేజనా సుఖినోభవంతు " అని దీవిస్తాము, మళ్ళీ ఇదేంది గురూజీ? అన్ని కులాల వాళ్ళు కూడా చదువుకోబట్టి, తెలివి జ్ఞానం వస్తోంది. మళ్ళీ వాళ్లకు కూడా అన్నిటిలో పనిచేయాలనే ఆసక్తి ఉంటుంది సహజంగానే. మరీ....

**గురు :** అక్కడే ఆపేయ్ పిచ్చి సన్నాసి , ఉల్లి తినొద్దు అన్నంత మాత్రాన మనం తినట్లేదూ. అలాగే మనం ఏవైనా ప్రవచిస్తే అలాగే జరగాలని, మారాలని మనం కూడా ఆచరించాలని కాదు దాని అర్థం. అదీగాక దేవుడు, పూజలు, ఈ మంత్రాలు, వేదాల గురించి ఎప్పుడూ పూర్తిగా మనం భక్తులకు వివరించము కదా,

మనమెప్పుడు భక్తులను గుడిలో పూజలు చేయమని చెప్పము కదా, భక్తులెప్పుడూ భక్తులుగానే ఉండాలి. వాళ్ళు పూజారులైతే ఇక మనతో పనెవ్వరికి. అందుకే ఎక్కడికైనా మనమే వెళ్లి పూజలు, పెళ్లిళు తంతులు వగైరా జరిపిస్తామే కానీ వాటిపట్ల ఎవరికీ ఎలాంటి అవకాశం ఇవ్వము, ఇవ్వలేదు, ఇచ్చేప్రసక్తి లేదు. ఇవన్నీ మన గుప్పెట్లో వున్నంతవరకే మనకీ దేశంలో ఉన్నత స్థానం. రాజెవడైనా పాలన మన చేతుల్లో ఉండాలి. ఉంటుంది. అప్పుడే ఈ దేశంపై మనదే ఆధిపత్యం. దాన్ని మనం ఎప్పుడూ కాపాడుకోవాలి. తిరిగి అదే మనల్ని కాపాడుతుంది. అంతే అదే సమతా అంటే! "దేవుడిముందు" దర్శనం, మొక్కులకు అందరూ సమానమే, అంటే దేవుడికి దగ్గరగా కాదు.

ఈ అమాయకులకు భక్తి అనేది బలహీనతే కాదు, ఆకర్షణ, భయం, హోదా గా భావిస్తారు ఈ కింది కులాలవాళ్ళు.

**శిష్య :** అమ్మయ్య! ఇందులో ఇంత నిగుడార్థం దాగుందా గురూజీ! అయితే భక్తిలో సమత అంటే ఇంత తత్వం దాగుందా! గురూజీ మీరేమనుకోనంటే మరో సందేహం.

గురు : సరేలే అడుగు ఇంతకంటే చిక్కేముంటుంది.

**శిష్య:** ఈ మాంసాహారం విషయంపై మన స్వామీజీ చేసిన వ్యాఖ్యలు ప్రజలని ఇబ్బంది పెట్టడం కాదా. కోడి, గొర్రె మేక ఇలా దేన్ని తింటే ఆ బుద్దులే వస్తాయి అంటె అదేట్లా.. తినేవారికి అవమానం కాదా. వాళ్ళుకూడా మన భక్తులే కదా. ఆహారంపై అలా చెప్పడం సరికాదేమో.. అయినా మనకేం నష్టం ఇందులో?

**గురు :** పిచ్చి వెధవా! ఈ దేశంలో దేవుడిని ముందుబెట్టి మనమేం చెప్పిన బుద్ధిగా వింటారు అమాయక జనం. ఆహారం గురించి అలా చెప్పడమంటే వారిలో బలహీనతలు గురించి చెప్పినట్లే. నిజానికిది మన ఆచార వ్యవహారాలు, ఆహార నియమాల్లో ముడి బడిందని, ఈ మాంసాహారులను మన గుప్పెట్లో పెట్టుకోవడం కూడా ఒక ఉద్దేశ్యం.

దీనిని మన మత పెద్దలు చెబితే

ఎవరూ వ్యతిరేకంచరు, నచ్చక పోతే మౌనంగానే వుంటారు పాపం భక్తజనం. ఎందుకంటే వారికి పాప భీతి, దేవుడంటే భయం. స్వాములంటే కూడా అంతే. కాబట్టి, కాషాయ వస్త్ర ధారణతో, మనం ఎవరేం చెప్పినా శ్రద్ధగా వింటారు. అది వారి బలహీనత. ఎంత చదినా, ఎంత ఎదిగినా ఇక్కడ వాడు బానిసగానే ఉంటాడు. అసలు ఈ అఖండ ప్రాజెక్ట్ నిర్మాణమే మాంసాహారులది కదా. ఇంతా జరుగుతున్నా, పాలకులే సాష్టాంగపడి పోతుంటే, పిచ్చి జనం, వారిదేముంది, వారేం మాట్లాడలేరు, మరో సెన్సేషనల్ న్యూస్ చెప్పనా, విప్లవ ఉద్యమంలో గొప్ప కళాకారులు కూడా సమతా బాట పట్టి, దీనికీ జాతర అనే మరో పేరుతో, విప్లవ భావాలనుండి భక్తి మార్గం ఆలపిస్తున్నారు. ఇదే శిష్యా, సమతా భక్తి మార్గమంటే!

ఇవన్నీ తెలుసుకో కానీ ఎవరికీ చెప్పవద్దు.

శిష్య: చాలా బాగ చెప్పారు

గురూజీ. కులవృత్తుల గురించి నాకర్థం కావట్లేదు, ముఖ్యమైన భయంతో కూడిన సందేహం కూడా వున్నది,

**గురు :** అదేంట్రా నీ భయమేంటి, సందేహమేంటి? అసలు సమస్యేంటిరా శిష్యా..

**శిష్య :** కులవృత్తి అంటే, ఏ కులానికి ఏ వృత్తి ఉందో ఆ వృత్తులు చేయాల్సిందేనా? అపుడు ఎవరికి లాభం గురూజీ?

**గురు :** ఏముందిరా అప్పుడు ఈ కులాలు వారి వృత్తులు చేస్కుంటూ ఉంటే మనం అన్నిట్లో ఆధిపత్యం చెలయించుతాము. ఇంకేం కావాలి. మళ్ళీ మనకు పాత రోజులొస్తాయి, నిదానంగా గుళ్ళు భక్తి పెరిగిపోతే అగ్రహారాలు, నకల మర్యాదలు వస్తాయి. ఈ శూద్రపు వెధవలు ఆంక్షలతో బతికి చావాలి.

**శిష్య :** ఇది బాగుంది. కానీ నా ప్రశ్న ఇది కాదు. కులవృత్తులు వస్తే మీరు చెప్పినట్లు ఎవరి పని వాళ్ళు చేసుక పోతారంటే, మనం కూడా ఒక్క కులవృత్తికే పరిమితమైతే ఎలాగ. ఇప్పటిదాకా అన్నికులాల వాళ్ళు దేశ విదేశాల్లో చదువులు, ఉద్యోగాలు చేస్తూ చాలా మంది అక్కడే పెర్మనెంట్ గా సెటిల్ అయ్యారు కదా, మరి వారి సంగతేంది? ఇప్పటికిప్పుడు వాళ్ళను వెనక్కి పిలిపించేస్తే, మళ్ళీ వాళ్లంతా చెప్పులు కుట్టడం, గొర్రెలు బర్రెలు మేపటం, కల్లు సారా కంసాలి వడ్రంగి పనులు యింకా ఇతర పనులన్నీ చెయ్యాలికదా. అది సాధ్యమా? మరోటి వీరిలో మనవాళ్లు కూడా విదేశాలలో నుండీ ఇక్కడికొస్తే వాళ్ళకు పనులు ఎలా? మనవాళ్ళు కూడా వేష భాషలు మార్చుకుని అడ్జస్ట్ అవుతారా? ఒక్కసారిగా చాతుర్వర్ణాలన్నీ వారి వారి కులాలకే పరిమితం కాగలారా? ఒక్కసారి ఆలోచించండి గురూజీ!

**గురు :** అరే అమాయకుడా.. ఈ కులవృత్తులనేవి వైశ్య, క్షత్రియ శూద్రులు, అతి శూద్రులకే వర్తించేది. అర్చకాది ఇతరత్రా ప్రభుత్వ గౌరవ హోదాలన్నీ మనవే నిర్వహిస్తాం. ఇంకొక్కడికి అవకాశా లివ్వం. ఇదేరా మన ధర్మం అదే మనుధర్మ సిద్ధంతం అంటే. ఇంతే నన్నింకా నీ అనవసర ప్రశ్నలతో వేధించకు. అడిగినవీ, ఆడగనివి ఎన్నో చెప్పాను. అదిగో ఆ సమతా మూర్తి కి సమీపంలో కొచ్చేసాము. నోర్మూసుకుని బుద్ధిగా స్వామి దర్శనం చేసుకుందాం. మన ధర్మం పాటించుకుందాం.

**శిష్య:** గురూజీ, ఏది ఏమైనా, ఈ సమతా ధర్మం కాదుగాని, నిజమైన సమతా వాదం మనల్ని ప్రశ్నిస్తుంది. ఇక కుల వృత్తులైతే, చెప్పులు

కల్లు బ్రాంది బంగారు మొదలు అనేక వ్యాపార ఉత్పత్తులు, సంపాదనలు, మిగతా కులాలు ఎలా విడిచిపెడతారబ్బా? అంతేల ఈ సమతా ప్రాజెక్ట్ కట్టే పాలకులంతా శూద్రులే, వాళ్ళు పదవులు వదులు కుని, గ్రామాలకు వెళ్లి పోతారా? ఏంటో ఆ స్వామీజీలు ఈ పాలక భక్తులు, ఉద్యమ కారులు తమ స్వధర్మం కాదని ప్రజా పాలన, ప్రజా పంథా విడిచి, ధీంట్లో దూరడమేంటో.. అంతా అయోమయం, వ్యాపార భరితం అనిపిస్తోంది, ప్రభుత్వాలు ఏమి చేసినా ఏదో వారి స్వలాభం ఉండకపోతుందా? వివరంగా అన్నీ అడిగితే గురూజీకి కోపం వచ్చి, నన్నే తరిమేస్తాడు. అయినా, సమతా వాదమో, ధర్మమో, ఏమైతేనేం, ఒక్కసారిగా తెరపైకి వస్తే నేనెందుకు ఆలోచించాలి. ఎట్లా ఈ కులవృత్తి నాకు తప్పదు కాబట్టి, కళ్ళు, నోర్మూసుకుని, కడుపునిండే పని చేసుకపోతే అంతే చాలు, అదే గురుభిక్ష నాకు.. అంటూనే శిష్యుడు గురువును అనుకరిస్తూ పోతాడు.


**దాసన్నగారి కృష్ణమూర్తి,**
**మహాబోధి సాహిత్య వేదిక,**
**అనంతపురం.**

# ప్రతిభ గల క్రీడాకారులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత: మంత్రి పేర్ని నాని

మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : ప్రతిభ గల క్రీడాకారులకు ఈ ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) అభిలషించారు . బుధవారం ఉదయం ఆయన తన కార్యాలయం వద్దకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకొని వారి ఇబ్బందులను అడిగి తెలుసుకొని అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. తొలుత తూర్పు గోదావరి జిల్లా కాకినాడ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ మందపల్లి శ్రీనివాసరావు మంత్రిని కలుసుకొని తన సమస్య తెలిపారు. 22 సంవత్సరాల క్రితం10 వ తరగతి విద్యార్హతతో స్పోర్ట్స్ కోటాలో ఆర్టీసీ సంస్థలో డ్రైవర్ గా ఉద్యోగం పొందానని అంతర్ రాష్ట్ర క్రీడాపోటీలలో అథ్లెటిక్స్ విభాగంలో హేమార్ త్రో ఈవెంట్ లో బంగారు పతాక విజేతనని, 36 పోటీలలో విజేతగా నిలిచి పలు పతకాలు మరెన్నో ప్రశంసాపత్రాలు పొందానని, జాతీయస్థాయిలో జరగనున్న వివిధ పోటీలలో పాల్గొనేందుకు జిమ్ లో , క్రీడా మైదానం లో ప్రాక్టీస్ చేస్తూ, తిరిగి ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నానని డ్యూటీల కారణంగా శారీరక అలసటకు లోనై ఏకాగ్రతతో బస్సును నడపలేక పోతున్నానని తెలిపారు. ఆర్టీసీ సంస్థకు ఎన్నో రాష్ట్ర స్థాయి అవార్డులు తెచ్చానని ఇప్పటివరకు



తనకు ఏ ప్రమోషన్ లేకుండా ఉన్నానని, స్పోర్ట్స్ కాంపిటేషన్లలో పాల్గొంటూ మరోవైపు విధి నిర్వహణలో ఒక్కసారి నిద్రమత్తు సైతం ఆవహిస్తుందని కనుక తనపై దయ ఉంచి తమ సంస్థలోనే ఓ డి విభాగం లోనికి దయతో మార్చాలని అప్పుడు మరింతగా శిక్షణ తీసుకోని మరిన్ని పతకాలు సంస్థకు రాష్ట్రానికి తీసుకువస్తానని మంత్రిని ఆయన అభ్యర్థించారు. ఈ విషయమై స్పందించిన మంత్రి మాట్లాడుతూ, తప్పక మీ అభ్యర్థన పరిశీలిస్థానని చెప్పారు. క్రీడాకారుల సేవలు సంస్థకు అవసరమని అన్నారు. క్రీడాకారుడికి సమాజంలో ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుందని విలక్షణమైన వ్యక్తిగా రాణించగలుతారని తెలిపారు. ఆటల్లో రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పించిందని అన్నారు. రాష్ట్రానికి చెందిన చాలా మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణిస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం వివిధ ఆటల్లో క్రీడాకారులు రాణించాలని తెలిపారు.

## మత్స్యకార వికాస కార్యవర్గ సభ్యునిగా పెమ్మాడి కిరణ్



నరసాపురం, ఫిబ్రవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యవర్గ సభ్యునిగా నరసాపురం పట్టణానికి చెందిన పెమ్మాడి కిరణ్ కుమార్ ను నియమించారు. ఈ మేరకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి మంగళవారం నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యవర్గంలో కిరణ్ కుమార్ తో పాటు గరికిన సురేష్, చొక్కా కాశీ విశ్వేశ్వర రావు, గనగాల రాజు, కర్రి అప్పలరాజు, పోతాబత్తుల రాంబాబు, ఉమ్మడి సంజీవరావు, కరిమద్దెల భాస్కరరావు, కొక్కిలగడ్డ నాగ వర్మ, జానా వెంకటరావు లను నియమించినట్లు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ చైర్మన్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్, పలువురు జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పెమ్మాడి కిరణ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

## పలువురుని పరామర్శించిన జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్



ఆత్రేయపురం ( ప్రజాపాలన ప్రతినిధి ) : ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో ఇటీవల మరణించిన మండపాక సుధకర్, మద్దూరి హైమవతి, మెర్ల పెద్దకాపు గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొత్తపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆయన వెంట గ్రామ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ టీ తో ముగిసిన ఎన్ ఎస్ ఎస్ సేవా శిబిరం



అమలాపురం ప్రజా పాలన ప్రతినిధి : బుధవారం ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ రాజమహేంద్రవరం వారి ఆదేశాల మేరకు ది అమలాపురం జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల యన్.యస్.యస్ యూనిట్స్ ద్వారా అమలాపురం మండలం లోని భట్నవిల్లి,సాకుర్రు పంచాయతీ పరిధిలో యన్.యస్.యస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు ఈరోజు గ్రామంలో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని చేపట్టారు ప్రజలందరూ శుభ్రంగా వుండాలని,తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేసారు మరియు మురికి వాడలలో బ్లీచింగ్ చల్లినారు.ఈ కార్యక్రమంలో భట్నవిల్లి, సాకుర్రు, పంచాయతీ కార్యదర్శులు , ప్రెసిడెంట్స్,తిరుకోటి సుజాత ,జి.చిరంజీవరావు ,కట్టా సత్తిబాబు,వి.రామశైలజ పాల్గొన్నారు మరియు ది అమలాపురం జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ యస్.వెంకటేశ్వరావు, యన్.యస్.యస్ ప్రొగ్రాం ఆఫీసర్స్ జి.వి.యస్ నాయుడు ,ఇ.సుబ్రమణ్యం మరియు యన్.యస్.యస్ వాలంటీర్లు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అధికారులతో రిజిస్ట్రేషన్లపై అవగాహన

చిలకలూరిపేట :(ప్రజా పాలన)పట్టణంలోని స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని కౌన్సిలింగ్ హాల్ నందు బుధవారం సబ్ రిజిస్ట్రార్ పరిధి లోని యడ్లపాడు మండల పంచాయతీ కార్యదర్శిలు,విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు మరియు డిజిటల్ అసిస్టెంట్ లకు ఓ టి ఎస్ రిజిస్ట్రేషన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్, మునిసిపల్ కమీషనర్ రవీంద్ర తహాశీల్దార్ యడ్లపాడు శ్రీనివాసరావు మరియు యడ్లపాడు ఎంపీడీవో మాధురి పలువురు అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చందన నాగేశ్వర్ పర్యటన..



రాజమండ్రి (రూరల్) ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఈ పర్యటనలో భాగంగా బుధవారం నాడు బొమ్మూరు మురళికొండ మరియు ధవళేశ్వరం రాజీవ్ నగర్ ప్రాంతాల్లో ద్విచక్రవాహనంపై తిరుగుతూ పర్యటన చేశారు.ముందుగా బొమ్మూరు మురళికొండ ప్రాంతంలో పర్యటన చేసిన చందన నాగేశ్వర్ స్థానికులు శానిటేషన్ మరియు డ్రైన్ల గురించి పలు సమస్యలను విన్నవించుకున్నారు. బొమ్మూరు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, చందన నాగేశ్వర్ కి సమస్యలను వివరించి తక్షణమే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ పెట్టాలని, డ్రైనలలో సిల్ట్ మరియు చెత్తను తొలగించాలని ఆదేశించారు.అనంతరం ధవళేశ్వరం గ్రామం రాజీవ్ నగర్ లో పర్యటన చేసిన నాగేశ్వర్ ఆ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకులు గోలి దేవా కుమార్ చందన నాగేశ్వర్ వివరించారు. రాజీవ్ నగర్ లో ముఖ్యంగా గురుకుల పాఠశాల, డీఎడ్ కాలేజ్ ల సమీప ప్రాంతాల్లో ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ పెట్టి చెత్తను తొలగించాలని ఆదేశించారు. ఆనంతరం రాజీవ్ నగర్ వాంబే కాలనీ లో నెలకొన్న డ్రైన్ సమస్య మరియు నీటి పైప్ లైన్ పై చందన నాగేశ్వర్ స్పందిస్తూ ర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీర్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని స్థానికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలి దేవకుమార్,పెయ్యాల రాజేష్ ,మత్సెటి శివ,తలారి ప్రసాద్,పెన్నాడ జయ, ముత్యాల జాన్, గూటం రాజు,రేగుల రాజు,శ్రీరంగం బాలరాజు, షట్టర్ బాషా,చికరుమల్లి చిన్న, త్యాగరాజ, చెల్లాయమ్మ,కుమార్,కోటి,మెహన్, జాల మొషు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై బీజేపీ సమాధానం చెప్పాలి

### గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ,ప్రజాపాలనప్రతినిధి : ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో భాగంగా డివిజన్ పర్యటనలు నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు తెలిపారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 1 వ డివిజన్ తుంగారాముల వీధి, వెంకటేశ్వర నగర్లలో వైసీపీ కార్పొరేటర్లు ఉద్దంటి సునీత, కొంగితల లక్ష్మీపతితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రం పదే పదే వివక్ష చూపుతోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. రాజ్యసభలో ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి ఏపీ విభజన విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ ముద్దాయిలేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ సరిగా చేయలేదని ప్రధాని అనడం నిర్వర్తించవలసిన బాధ్యతల నుంచి తప్పించుకోవడమేనని అభిప్రాయపడ్డారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల స్థితిగతులు మెరుగుపడాలంటే ప్రత్యేక హెూదా, పోలవరం సహా విభజన హామీలన్నీ అమలు చేయవలసిన అవసరం ఉందన్నారు. టీడీపీ చేసిన తప్పులకు రాష్ట్ర ప్రజలను శిక్షించడం తగదన్నారు. ప్రత్యేక హెూదా న్యాయంగా రాష్ట్ర ప్రజలకు నెరవేర్చాల్సిన హామీ అని గుర్తుచేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాకుండా అడ్డుకున్న వారిలో ప్రథమ ముద్దాయి చంద్రబాబు అయితే.. రెండో ముద్దాయి బీజేపీ అని గుర్తుచేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఏడున్నరేళ్లు గడిచినా విభజన చట్టంలోని అంశాలను అమలు చేయకపోగా.. తెలుగు రాష్ట్రాల మధ్య పరిష్కరించవలసిన అంశాలపై కనీసం దృష్టి సారించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక మార్లు ఢిల్లీ వెళ్లి ప్రత్యేక హెూదా సహా విభజన హామీలపై డిమాండ్ చేస్తున్నా.. పెడచెవిన పెడుతూ వస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లు కాదు పదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హెూదా ఇవ్వాలని తిరుపతి వెంకన్న సాక్షిగా ఆనాడు మాట్లాడిన మాటలన్నీ ఏమయ్యాయని సూటిగా ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసీపీ నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, నాయకులు కొండా మహేశ్వర్ రెడ్డి, ఉద్దంటి సురేష్, ఆళ్ల ప్రసాద్ రెడ్డి, బండి వేణు, చంద్రలీల, రమణి, తుంగం ఝాన్సీ, కొంగితల శివ, లక్ష్మి, వీఎంసీ ఈఈ శ్రీనివాస్, డీఈ గురునాథం, జోనల్ కమిషనర్ రాజు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మోదుకూరులో ఘనంగా పండుగ శోభ

### శ్రీ పార్వతి సోమేశ్వర స్వామివారి ధ్వజ విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవాలు..



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : ఆలమూరు మండలం లోని మోదుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతి సోమేశ్వర స్వామి వారి పునర్నిర్మాణ ఆలయంనందు ధ్వజ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ కమిటీ వారు చేపట్టారు. మూడు రోజుల పాటు నిర్వహించు మహెూత్సవాలలో భాగంగా బుధవారం పండితుల వేదమంత్రాలతో ముందుగా భూతబలి ప్రదానం గావించారు. అనంతరం ఆలయ యజమానులచే విగ్రహుదులతో బాజాబజంత్రీలు, మంగళవాయుద్యాల నడుమ శాలప్రవేశము,విగ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం, పంచ గవ్వరాధన, దీక్షారాధన,త్రిశూల పూజ,వివిధ ఋత్విక్వరేణ్యులు అనుష్ఠాణాదులు గావించారు. ఈ ఏకశిలా పూజకు వివిధ గ్రామలనుండి పెద్దయెత్తున భక్తులు ముఖ్యంగా మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా పండితులు నిర్వహించిన పూజలు ఆసాంతం తిలకించి భక్తిశ్రద్ధలతో కొలుచుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే గురువారం గణపతి పూజ, వాస్తు పూజ గావించి గ్రామ ప్రదక్షిణం నిర్వహిస్తామనీ 11వ తేదీ శుక్రవారం శ్రీ పార్వతి అమ్మవార్లు సోమేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠాపన,ధ్వజస్తంభం ప్రతిష్ట శాంతి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనునట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు పెద్దయెత్తున విచ్చేసి చూసి తరించి తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. అలాగే ఈ మూడురోజుల పాటు అన్నసమారాదన ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మెడికల్ హబ్ నిర్మాణానికి అనువైన స్థలాలను ఎంపిక జిల్లా జాయింట్ కలెక్టరు సిఫార్సు



రాజమహేంద్రవరం( రూరల్ )ప్రజా పాలన ప్రతినిధి: గ్రామీణం మెడికల్ హబ్ నిర్మాణానికి అనువైన స్థలాలను ఎంపిక చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన గ్రామీణ మండల పరిధిలోని కాలేరు, ధవళేశ్వరం గ్రామాలలో మెడికల్ హబ్ నిర్మాణం కోసం ప్రతిపాదించిన భూములను ఆయన సబ్ కలెక్టరు ఇలాక్కియాలు క్షేత్రసాయిలో మ్యాపులు ఆదారంగా పరిశీలన చేసారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ హబ్ నిర్మాణానికి మరింతగా అనువైన భూములను ఎంపిక చేయాలని ఆయన రెవిన్యూ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో గ్రామీణ మండల తాహసిల్దారు రియాజ్ హుస్సేన్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## భర్త చనిపోతే భార్యకు నెలలోనే ఫింఛను అందించాలి...

కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి) :వృద్ధులకు వేలి ముద్ర (బయో మెట్రిక్) పడటం లేదని ఫించను ఇవ్వకుండా వలంటీర్లు కాలయాపన చేసి గడువు ముగిసిందని ఎగ్గొట్టడం మానుకోవాలని,వేలిముద్రలు కొరకు అధునాతన యంత్రాన్ని వినియోగించాలని కొత్తపేట మండల టీడీపీ అధ్యక్షులు, కంఠంశెట్టి శ్రీనివాసరావు,అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి కోరారు. వృద్ధాప్యంతో భర్త మరణిస్తే భార్యకు ఆ నెల నుండే ఫింఛను అందించే వారని ఇపుడు 6 నెలలు పైబడి సమయం తీసుకోవడం భావ్యం కాదని వెంటనే పింఛను అందించాలని కోరుతున్నట్టుగా తెలిపారు.ఫింఛన్లు పంపిణీపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పెంక్షన్ సక్రమంగా లబ్దిదారులుకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సూర్య నమస్కారాల విశిష్టతపై విద్యార్థులకు అవగాహన



గుడివాడ, ప్రజాపలన ప్రతినిధి ఫిబ్రవరి 0 9: గుడివాడ రాజేంద్రనగర్ మాంటిస్సోరీ ఉన్నత పాఠశాలలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్, ధర్మ ప్రచార మండలి మరియు జయహెూ భారతీయం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సూర్య నమస్కారాల విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని మాంటిస్సోరీ ఉన్నత పాఠశాల, శ్రీరాంపురం లోని తక్షశిల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధార్మిక సంస్థల విశిష్ట ధర్మా చార్య కావూరి శ్రీధర్ విద్యార్థులతో సూర్యనమస్కారాలు చేయించారు. నిష్టతో ప్రతి రోజు సూర్య నమస్కారాలు ఆచరిస్తే మనిషి ఉత్తేజితుడై, తేజోవంతంగా ఉంటాడని ఆయన అన్నారు. నేటి యువతరం సూర్య నమస్కారాల పై అవగాహన కలిగి ఉండి తమలోని ఉత్సాహాన్ని పెంపొందించుకోవాలని శ్రీధర్ సూచించారు. అనంతరం సూర్యనమస్కారాల్లో పాల్గొన్న విద్యార్థులకు టి.టి.డి ధ్రువీకరణ పత్రాలను శ్రీధర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు ధార్మిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలైన విఆర్ఎ ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడటం దారుణం



గుడివాడ, ప్రజాపలన ప్రతినిధి ఫిబ్రవరి 0 9: నిరుపేదలైన విఆర్ఎ ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడటం దారుణమని డివిజన్ వీఆర్ఏ ల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.వాయిస్ ఓవర్ రాష్ట్రంలో వీఆర్ఏ ల వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో గుడివాడ ఎమ్మార్వో కార్యాలయం వద్ద %ఎ=ూ% లు రెండవ రోజు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ వ్యవహారాల్లో కీలక భూమిక పోషించే వీఆర్ఏల వ్యవస్థ నానాటికి క్షీణించి పోతుందని పేదల ప్రభుత్వం అని చెప్పుకునే వైసిపి రాష్ట్రంలో నిరుపేదలైన వీఆర్ఏ ల సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండల గ్రామ రెవిన్యూ సహాయకుల మండల అధ్యక్షులు నక్కా రామస్వామి మండల కార్యదర్శి వంగలపాటి మాణిక్యాలరావు మరియు గుడివాడ గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## ఘంటసాల-చిట్టుర్పు రోడ్డు దుస్థితి

అవనిగడ్డ నియోజకవర్గం, ఘంటసాల :ఘంటసాల-చిట్టుర్పు వెళ్ళే ప్రమాదకర రోడ్డు దుస్థితి మీద జనసేన ఘంటసాల మండల అధ్యక్షులు కోన రాజశేఖర్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు...ఈ రోడ్డు దుస్థితి మీద ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవడం బాధాకరం అని అన్నారు.. ఇటువంటి రోడ్డు మీద ప్రయాణం అంటే విద్యార్థులకు, రైతులకు, సామాన్య ప్రజలకు, వాహనదారులకు నరకయాతన అని జనసేన నాయకులు అన్నారు.. వెంటనే ఘంటసాల-చిట్టుర్పు నూతన రోడ్డు నిర్మాణం మొదలు పెట్టాలని కోన రాజశేఖర్ గారు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో పూషడం గ్రామ సర్పంచ్ అంకం మారుతిరావు గారు మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు



# జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన నాగండ్ల మంజునాథ్‌కు ఘన సన్మానం



చిలకలూరిపేట:(ప్రజా పాలన) నాదెండ్ల మండల గ్రామానికి చెందిన నాగండ్ల మంజునాథ్ కు మిత్ర సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో స్థానిక పురపాలక సంఘం కార్యాలయం లోని గల మున్సిపల్ చైర్ పర్సన్ ఛాంబర్లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్ పర్సన్ షేక్ రఫానీ, మునిసిపల్ కమిషనర్ డి. రవీంద్ర, మిత్ర సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంజునాథ్ అండర్ సెవెంటీన్ కెప్టెన్ గా సెలెక్ట్ అయి నేపాల్ లో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో ఘన విజయం సాధించారు.అదే విధంగా పలు రాష్ట్రాల్లో జరిగే కబడ్డీ పోటీల్లో మరెన్నో బంగారు పతకాలను సాధించారని అన్నారు. అటువంటి యువకుడు మన చిలకలూరిపేట లో ఉండడం చాలా గర్వకారణమన్నారు.

**మా వంతుగా సహాయం అందిస్తాం... మున్సిపల్ చైర్మన్ రఫానీ**

విద్యార్థిని, విద్యార్థులు పలు రంగాలను ఎంచుకుంటారని, వాటిలో నాదెండ్ల మండలానికి చెందిన నాగండ్ల మంజు నాథ్ కబడ్డీ ఆటను ఎంచుకున్నారని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడుతుందని అటువంటి యువకుడు చిలకలూరిపేట లో ఉండటం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమం తలపెట్టినా మిత్ర సర్వీస్ సొసైటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వంతు సహాయం చేయడం పట్ల ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. మా వంతుగా సహాయ, సహకారాలు అందించి హైదరాబాద్ టీమ్ నుంచి హర్యానా వెళ్లడానికి తోడ్పాటును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ , కోశాధికారి గుంజి బాలసుబ్రహ్మణ్యం , రాచపుడి వెంకటతరత్నం ( మార్కెట్ యాడ్ డైరెక్టర్ ),మాదాసు పృథ్వీరాజ్ ( సాయి ), పి వి శివాజీ , మురుగుల గోపి , చేబ్రోలు వెంకటేష్ , పిల్లుట్ల హనుమాన్ , మాదాసు సాయి తేజ ,సాతులూరి అనిల్ కుమార్, భూపన వెంకటేశ్వర్లు ( వెంకట్ ), నాగండ్ల శివరామకృష్ణ , సలికినీడి నాగరాజు , కొరివి రంగయ్య తోపాటు పాల్గొన్నారు..

# తిరుపతి రైలు విషయమై రైల్వే మంత్రి ని కలిసిన ఎం.పి. బాలశౌరి



మచిలీపట్నం ఫిబ్రవరి 09 : ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ గారిని కలిసి ఈదిగువ పేర్కొన్న రైల్వేకు సంబందించిన సమస్యలను వారిముందు ఉంచి, వెంటనే తగు చర్యలు తీసుకోనవలసినదిగా కోరడమైనది. మచిలీపట్టణం నుండి తిరుపతి మీదుగా ధర్మవరం వెళ్ళే రైలును(రైలు నెంబర్ 17245/17246) కోవిడ్ కారణంగా ఆపివేసారని, దానిని వెంటనే పునరుద్దరించ వలసినదిగా కోరడమైనది. ఈరైలు ఈప్రాంత వాసులకు చాలాముఖ్యమైన రైలుఅని, ఇక్కడి యాత్రికులు తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి గలఒకేఒక్క రైలుఅని, కృష్ణ జిల్లా హెడ్ క్వార్టర్ అయిన మచిలీపట్టణంనుండి తిరుపతి వెళుటకు ఈ ఒక్కరైలు మాత్రమే డైరెక్ట్ గా ఉన్నదనీ, దీనిని ఆపి వేయడం వలన, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బ తింటాయనీ, ఈ ప్రాంత ప్రజలు ఎన్నాళ్ళ నుండో పోరాటం చేస్తే , ఎప్పుడో 2006-07 నుండి ప్రారంభంఅయిన ఈరైలును ఇప్పుడు ఆపివేయడం తగదనీ, దాని వలన వారికీ చాల ఇబ్బందులు కలుగుతాయని సుదీర్ఘంగా మంత్రి గారికి వివరించడం జరిగింది. మంత్రి గారుకుడాసావధానంగా విని, సమస్యను అర్ధంచేసుకొని, త్వరలోనే ఈవిషయమై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకొంటామని చెప్పడం జరిగింది.రైలు నెం. 57229 మచిలీపట్టణం నుండి విశాఖపట్నం వెళ్ళు పాసెంజర్ రైలును ఎక్స్ ప్రెస్ గా మార్చాలని, దానికి ఏ సి బోగీలు తగిలించాలని కోరడం జరిగింది.అలాగే మచిలీ పట్టణం నుండి బెంగుళూరుకు వెళు ళ్ళ కొండవీడు ఎక్స్ ప్రెస్ (రైలు నెం. 17211) ప్రస్తుతం వారానికి 3 రోజులు అనగా ప్రతి సోమ, బుధ మరియు శుక్ర వారాలు మాత్రమే నడుస్తున్నదనీ, ప్రస్తుతం ఉన్న డిమాండ్ దృష్ట్యా ఈరైలును వారానికి 3 రోజులు కాకుండా, ప్రతి రోజు వచ్చేటట్లుగా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.విజయవాడ నుండి చెన్నై వెళ్ళే పినాకిని ఎక్స్ ప్రెస్(రైలు నెం. 12711/12712) ను విజయవాడ నుండి కాకుండా మచిలీపట్టణం నుండి బయలు దేరేలాగున చర్యలు తీసుకోవాలని , అందువలన చెన్నై వెళ్ళే మచిలీపట్టణం ప్రాంత ప్రజలకు ఎక్కువ సౌకర్యంగా ఉంటుందని తెలియ చేయడం జరిగింది. అదేవిధంగా రైలు నెం.17206 కాకినాడ - షిర్డీ రైలునకు గుడివాడ వద్ద మచిలీపట్టణం నుండి వచ్చు బోగీలను లింక్ చేసి నట్లయితే, మచిలీపట్టణం ప్రాంత ప్రజలు షిర్డీ వెళ్లి సాయిబాబా ను దర్శించుకోవడానికి సౌకర్యంగా ఉంటుందని తెలియ చేయడం జరిగింది.

## కొంగర కాళేశ్వరరావు కుటుంబ సభ్యులకు మాజీమంత్రి, ఉమామహేశ్వరరావు మాజీఎమ్మెల్యే సౌమ్య పరామర్శ



నందిగామ ఫిబ్రవరి 9 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లో రామలింగేశ్వర నగర్ నందు బుధవారం ఉదయం తెదేపా సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు కొంగర కాళేశ్వరరావు పెద్దకర్మ కార్యక్రమం లో భాగం గామంత్రి, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు మాజీ శాసనసభ్యురాలుతంగి రాల సౌమ్యఆయన చిత్రపటానికి పూలమాల వేసి ని వాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్య లను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో తెదేపా నేతలు కా ర్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# సొమ్మొకడిది....! సోకొకడిది...!!



మచిలీపట్టణం ఫిబ్రవరి 9 ప్రజా పాలన ప్రతినిధి: :ఎవడబ్బా ఆస్తని విర్రవీగుతున్నావ్. మా పొలంలో నీ పెత్తనం ఏంటి? సొంత ఆస్తిగా అధికారులముందు గొప్పలు పోతున్నవ్.లికబద్ధార్ తోట రాము ఇది ప్రభుత్వం మాకు హక్కుగా ఇచ్చిన భూమి, మా భూమిపై అధికారులవద్ద అవాకులు చెవాకులు పేలితే బి.సిల సత్తా ఏమిటో రుచి చూపిస్తాం. కృష్ణాజిల్లా మచిలీపట్టణం మండలం పొట్లపాలెం గ్రామం లోని కొందరు వృద్ధ మహిళలు ఆందోళనకు దిగారు. 1992 వ సంవత్సరం లో సీలింగ్ భూములను గుర్తించి అప్పటి ప్రభుత్వం పేదలకు పట్టాలు అందజేసినది. అప్పటినుండి కొన్ని సంవత్సరాల పాటు వ్యవసాయం చేసి అదే భూమిని నమ్ముకున్న పేద మహిళలు వయసు ఓపిక సహకరించక వారి భూమిని తపసిపూడి గ్రామానికి చెందిన తోట రాము అనే వ్యక్తికి లీజుకు ఇచ్చుకున్నారు. అప్పటినుండి మాకు లీజు ఇవ్వకుండా మమ్ములను మోసంచేసి మా భూములను ఆక్రమించుకుని, మాపై తప్పుడు కేసులు బనాయిస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు. ఇప్పుడు మా ఇళ్ళస్థలాలకు మెరక తోలడానికి కొంత మట్టి అవసరం అయ్యి మాభుమిలో మేము మెరక తీసి మా ఇళ్ళకు మేము తోలుకుంటే అధికారులవద్దకు వెళ్లి తనభుమిగా చెప్పుకుంటున్నాడు. తోట రాము అనే వ్యక్తిని మీడియా సాక్షిగా అడుగుతున్నాము. మావద్ద ప్రభుత్వం ఇచ్చిన పట్టా కాగితాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, శిస్తు రసీదులు ఉన్నాయి. వీటన్నిటిని కాదని నీసొంతజాగిరు లా చెప్పుకుంటున్నావు. అధికారులు నీ డబ్బుకు లొంగి పేదల భూములు నీకు అప్పగిస్తారని కలలు కంటున్నావేమో జాగ్రత్త మండలం లోని బిసి లు అందరూ ఒక్కటై నీపై దండెత్తుతాం జాగ్రత్త అని వృద్ధులు హెచ్చరించారు. ఇప్పటికైనా మాభుముల జోలికి రాకుండా నీపని నువ్వు చూసుకో లేదంటే నీదగ్గర ఉన్న వందల యకరాల భూమిని ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం మొత్తం పేదలకు పంచేవరకు ఉద్యమిస్తాం.

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి0 9 : పామర్రు నియోజకవర్గం కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చేగొండి హరి రామ జోగయ్య గారి స్ఫూర్తితో రాష్ట్ర సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు %ణతీ% శ్రీ బూరగడ్డ శ్రీనాథ్ గారి సూచనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ సేన మరియు సొచో ఇండియా ఆర్గనైజేషన్ నక్క ఓం ప్రకాష్ గారి సంయుక్త ఆధ్వర్యంలో కరోనా విపత్తులలో కుటుంబ పెద్దలను కోల్పోయిన చిన్నారులకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లో అనేక మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు అందులో భాగంగా కృష్ణా జిల్లా నుంచి సుమారు పది మంది ని ఎంపిక చేయడం అందులో పామర్రు నియోజకవర్గం కొండిపర్రు గ్రామం నుంచి ఇద్దరువిద్యార్థులకు ఒక్కొక్కరికి 50,000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన పిదప ఈరోజు పామర్రులో పామర్రు నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షులు జంపుల కోటేశ్వరరావు గారి అధ్యక్షతన కృష్ణాజిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు నెరుసు కృష్ణ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా, కాపు సంక్షేమ సేన సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, కాపు పెద్దలు పుప్పాల వెంకటేశ్వరరావు , రావులపల్లి సూరిబాబు, అల్లంశెట్టి అంజిబాబు, నియోజకవర్గ యువసేన అధ్యక్షులు సిద్దినేని రంజిత్, మణికంఠ, ఉమాశంకర్,తదితర పెద్దలు యువకులు పాల్గొని కాపు సంక్షేమ సేన మరియు సుచో ఇండియా వారికి ధన్యవాదాలు తెలియజేశారు...

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు నియోజకవర్గం,పెదపారుపూడి మండలంలి మండలంలోని పెదపారుపూడి గ్రామంలో పెదపారుపూడి గ్రామం నుంచి పామర్రు గ్రామం వయా యలమర్రు గ్రామం మీదుగా వెళ్లే ఆర్ %డ% బి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం నవరత్నాలు పేదలందరికీ పక్కా గృహాలు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలు ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా ప్రతినిధులు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా మాజీఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకలు




ఒంగోలు : అత్యంత ఘనంగా కనిగిరి మాజీఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.కనిగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకల్లో, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు.డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకల్లో, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ , కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా బాలశ్రీవీరాంజనేయస్వామి, ఒంగోలు మాజీఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జిల్లా పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, మార్కాపురం ఇంచార్జి కందుల నారాయణ రెడ్డి , గిద్దలూరు ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి , వైపాలెం ఇంచా ర్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇంచార్జ్ శ్రమిడి రమేష్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంచార జాతుల ఛైర్మన్ పి వీరన్న ను మర్యాద పూర్వకంగా కలసిన బి.సి సేన యూత్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిద శరత్ కుమార్



రాజమండ్రి (సిటీ) ప్రజా పాలన ప్రతినిధి:రాజమండ్రి స్థానిక మోరంపూడిలో ఏ.పి రాష్ట్ర సంచార జాతుల ఛైర్మన్ పి వీరన్న ను ఆయనను మర్యాద పూర్వకంగా కలసిన బి. సి సేన యూత్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిద శరత్ కుమార్ ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ బి.సి పట్ల అభివృద్ధి కు కృషి చేయాలి,కేంద్రానికి జన గణన చేసే విదంగా కృషి చెయ్యాలి అని ఆయనకు వినతిపత్రం అందజేశారు.

## పంచాయితీ మరియు రెవెన్యూ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో నాతి బుజ్జి



ఆత్రేయపురం (ప్రజా పాలన ప్రతినిధి) : ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ రెవెన్యూ కార్యదర్శులతో ఎంపీడీఓ నాతి బుజ్జి మరియు తాహశిల్దార్ ఎం రామకృష్ణ సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాలలో వాలంటీర్లు వారంలో మూడు రోజులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలనీ, అన్ని గ్రామాలలో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాలను మరింత పటిష్ఠంగా అమలు చేసి, స్వచ్ఛ సంకల్పం లో బాగంగా అన్ని అంశాలలో పురోగతి సాధించి జిల్లా కలెక్టర్ ప్రకటించిన నగదు బహుమతి అందుకునేందుకు గ్రామ పంచాయతీలు కృషి చేయాలని అన్నారు.హౌసింగ్ ఓటీఎస్, జగనన్న తోడు, ఎలక్ట్రికల్ మీటర్ల సర్వే, సమగ్ర పరిశ్రమల సర్వే, ఫీవర్ సర్వే, గృహ సముదాయాల సర్వే తదితర అంశాలపై కార్యదర్శులు, వీఆర్వోలు కలిసి వాలంటీర్ల తో సమన్వయం చేసుకుని పనిచేయాలని అన్నారు..ఈ సమావేశం లో డీపీఆర్సీ ఆర్మ్ స్ట్రాంగ్, ఈఓఆర్డీ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా సబ్సిడీపై యంత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఫిబ్రవరి 9 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని చందాపురం గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన వై.యస్.ఆర్ యంత్ర సేవా కేంద్రంలో ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన యంత్రాలను శా సనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు అభివృ ద్ధి చెందాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా పలు పథకాలను ప్ర వేశపెట్టి ,సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు ,అందులో భాగంగానే వైఎస్ఆర్ యంత్ర సేవా పేరుతో ప్రభుత్వం ద్వారా రాయితీపై రైతులకు యంత్రాలను అందజేసే విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు.రైతు లకు ప్రభుత్వం రాయితీతో సరఫరా చేసే యంత్రాల ను ఇకపై వ్యక్తిగతంగా కాకుండా గ్రూపులకు కేటాయి స్తున్నారని ,వైఎస్ఆర్ యాంత్రీకరణ సేవా పథకం పే రుతో ప్రభుత్వం నిబంధనలను మార్చి ఇటీవల ఉత్త ర్వులు జారీ చేసిందని ,గ్రామస్థాయిలో ఉన్న ప్రతి రై తు భరోసా కేంద్రంలో కస్టమర్ హైరింగ్ సెంటర్ ను ఏ ర్పాటు చేసి ,రెవెన్యూ డివిజన్ కు ఒకటి చొప్పున హై టెక్ హబ్బును ఏర్పాటు చేశామని ,ప్రతి కేంద్రంలో ఐ దుగురు సభ్యులు ఉన్న ఒక గ్రూపుకు యంత్రాలు, ప రికరాలను రాయితీ కింద సరఫరా చేస్తారని ,ఆర్‌బీ కేల పరిధిలో నడిచే కస్టమర్ హైరింగ్ కేంద్రాలకు మూ డు విడతల్లో పరికరాలను అందజేయనున్నట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వ్యవసాయ అధికారులు ,రైతు భరోసా కేంద్రం సిబ్బంది ,రైతులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు, ప్రజపాలన ప్రతినిధి ఫిబ్రవరి 09: వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్కృష్ణా జిల్లా,పామర్రు నియోజకవర్గం,పెదపారుపుడి మండలంలి ఈ రోజు (09/22) న మండలంలోని తమలంపాడు గ్రామం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్లవరపు దాసు గారి కుమార్తె వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు....

## పోలీసు వారిచే రోడ్డుపక్కన తుప్పలు తొలగింపు



పి గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా ఎస్ పి రవీంద్రబాబు ఆదేశాల మేరకు అమలాపురం డిఎస్పి పర్యవేక్షణలో పిగన్నవరం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డు పక్కనున్న తుప్పలను తొలగించారు. అక్కడక్కడా ఉన్న పెద్ద పెద్ద గోతులను కంకరతో పూడ్చారు.

## జూపూడి ప్రభాకర్ రావు గారిని పరామర్శించిన గన్నవరం జడ్పిటిసి ఎలిజబెత్ రాణి



గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి: రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సలహా కమిటీ సభ్యుడు జూపూడి ప్రభాకర్ రావు గారు మణిపాల్ ఆస్పటల్ వైద్యం చేయించుకుంటున్న ప్రభాకర్ రావు గారిని గన్నవరం జడ్పిటిసి సభ్యులు అన్నవరపు ఎలిజిబెత్ రాణి పరామర్శించారు ఆమెతో పాటు డి బి పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు గోరుముచ్చు నరసింహారావు దళిత నాయకులు కేనడి లు తదితరులు కలిశారు.

## పెదకాకాని లో ఏ ఐ టి యు సి ఆటో వర్కర్స్ యూనియన్ మహాసభ



పొన్నూరు ఫిబ్రవరి9( ప్రజా పాలన ప్రతినిధి) : పెదకాకాని లో బుధవారం ఆటో వర్కర్స్ యూనియన్ మహాసభ జరిగింది. మహాసభకు గ్రామ సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల డేవిడ్ రాజు అధ్యక్షత వహించగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, గుంటూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పెదకాకాని సెంటర్ నందు ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకొని సీరియల్ గా ఆటోలు నడుపు కోవాలని ఆటో కార్మికులకు సూచించారు. మెయిన్ రోడ్డు పైన వాహనములు నిలువకుండా జాగ్రత్తలు పాటించి పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శివాలయం వద్ద ట్రాఫిక్కు అంతరాయం కలుగకుండా గేటు ముందుగా ఒక ఆటో మాత్రమే నిలిపి సీరియల్ ప్రకారము ఆటోలు నడుపు కోవాలని కోరారు. ప్రతి ఒక్క కార్మికుడు కూడా లైసెన్స్ కలిగి ఉండి ఖాకీ డ్రెస్ వేసుకోవాలి అన్నారు. అనంతరం షేక్ బాసిద్ ప్రెసిడెంట్ గా ఈల్లా చంటి కార్యదర్శిగాను ఉలం శంకర్రావు ఉపాధ్యక్షుడు గాను తోట బుల్లెబ్బాయి ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు షేక్ అక్రమ్ టి సురేష్ కోశాధికారి షేక్ అబ్దుల్ రెహ్మాన్ లను ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మిర్చి రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి



పొన్నూరు ఫిబ్రవరి9( ప్రజా పాలన ప్రతినిధి) :పెదకాకాని రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి వేసిన పొలాలను రైతు సంఘం జిల్లా కార్యదర్శి జొన్న శివ శంకర్ రావు, సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ బుధవారం సందర్శించారు. తెగుళ్ల కి గురియై నల్లి తేగులు కి పాడైపోయిన పంటపొలాలను పరిశీలించారు. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి జొన్న శివ శంకర్ రావు మాట్లాడుతూ జిల్లాలో లక్షల ఎకరాలు నల్లి పురుగు లాంటి తెగుళ్ళు వచ్చి మిరప తోటలు రైతులు పీకే స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎకరాకు లక్షన్నర వరకు ఖర్చు అయిందని, ప్రతి ఎకరాకు లక్ష రూపాయలు ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు రైతుల్ని పట్టించుకోవడంలేదని రైతులను ఆదుకోవాలని ఈనెల 14వ తేదీన గుంటూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పెదకాకాని తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

### నగరంలో ప్రధాన కూడల్లో ట్రాఫిక్ నియంత్రణకు

### పబ్లిక్అడ్రసింగ్ సిస్టమ్ను ఉపయోగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు



రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి:రాజమండ్రి అర్బన్ జిల్లా ఎస్పీ ఐశ్వర్య రాస్తోగి ఐ.పి.ఎస్., వారి ఆదేశాల మేరకు నగరంలో మోరంపూడి, తాడితోట, షెల్టన్ హోటల్, దేవి చౌక్, రామాలయం సెంటర్ లలో క్రొత్తగా ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ను ట్రాఫిక్ సిబ్బంది ఉపయోగిస్తున్న తీరును ట్రాఫిక్ డి.ఎస్.పి. కె.ఎన్.వి. ప్రసాద్ తో అర్బన్ ఎస్పీ స్వయంగా పరిశీలించి,సిగ్నల్ల వద్ద రాంగ్ పార్కింగ్, డ్రైవర్లతో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా ట్రాపిక్ రద్దిని క్రమబద్ధీకరించెందుకు కమ్యూనికేట్ ఎలా చేయాలి అనే విధానం గురించి ఎస్పీ ట్రాఫిక్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం రాజమండ్రి టౌన్ రైల్వే స్టేషన్ వద్ద నిర్మితమై ఉన్న ప్రి పెయిడ్ ఆటో సర్వీస్ ను ఎస్.పి స్వయంగా పరిశీలించి దీని గురించి 2వ పట్టణ సి.ఐ రాయుడు విజయ్ కుమార్ తో చర్చించి వెంటనే ప్రీ పెయిడ్ ఆటో సర్వీసు ను వెంటనే పునః ప్రారంభించాలని ప్రజలకు సేవలందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని 2 వ పట్టణ సి.ఐ కి ఆదేశాలు జారి చేశారు.

## విద్యుత్ విజిలెన్స్ ఆకస్మిక దాడులు..జరిమానాలు విధింపు



చీరాల : విద్యుత్ విజిలెన్స్ అధికారులు మరియు విద్యుత్సిబ్బంది కలిసి, చీరాల విద్యుత్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ కె.సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో, చీరాలరూరల్ మండలంలోని గ్రామాలలో ఆకస్మిక తనికీలు చేశారు.ఈ తనికీలలో విద్యుత్ సిబంది 32 బృందాలుగా విడిపోయి గ్రామాలలోని ప్రతి విద్యుత్ సర్వీసును తనిఖీ చేసారు. ఈ తనికీలలో విద్యుత్ చౌర్యానికి మరియు ఆదనపు లోడ్ వాడుచున్న 58 సర్వీసులను గుర్తించి 1.44లక్షల జరిమానా విధించారు. ఈ తనికీలలో విద్యుత్ విజిలెన్స్ ఈఈ.శ్రీనివాసరావు, సిఐ విజయ్కుమార్, ఎస్ఐ. కోటేశ్వర రావు, చీరాల టౌన్ డిఈ టి.శ్రీనివాసరావు మరియు విద్యుత్శాఖ ఎఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్పు తల్లిదండ్రుల నుంచే మొదలవ్వాలి.. పేరెంట్స్ కమిటి చైర్మన్ పెంటి శ్రీనివాసరావు



జగ్గయ్యపేట ఫిబ్రవరి 9 ప్రజాపాలన ప్రతినిధి:స్కూల్ కాంప్లెక్స్ ల పరిధిలో శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెంటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ మార్పు ముఖ్యంగా కుటుంబం నుంచే ప్రారంభం అవ్వాలని కుటుంబ వాతావరణం పిల్లల చదువు కి మానసిక ఉల్లాసానికి వారి నైతికమై న విలువలు, ఎదుగుదలకు ప్రధాన కారణం కుటుంబ సభ్యులు , తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి రోజు స్కూలుకు వెళ్లే విధంగా, మరియు స్కూల్లో జరుగు తున్నటువంటి చదువుల విషయంలో మరియు వస తి సౌకర్యాలు విషయాల్లోతల్లిదండ్రులభాగస్వామ్యం అవసరమని అన్నారు.నేడు ప్రభుత్వం విద్య కొరకు రాష్ట్ర వ్యాప్తంగా మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్లో 14 శాతం కేటాయింపులు జరిగాయని అనగా32 ,61 8 . కోట్లు, తో నాడు నేడు ఈ కార్యక్రమంలో స్కూల్ యొక్క బాగోగులు అమ్మ ఒడి కార్యక్రమంలో భాగం గా ప్రతి తల్లిదండ్రులకు 15 వేల రూపాయలు స్కూ లు పిల్లలకు బట్టలు, మధ్యాహ్న భోజన పథకం, వ సతి దీవెన విద్యా దీవెన తదితర కార్యక్రమాల కొరకు ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాలు చే యుచున్న దశలో 2009లో విద్యా చట్టం లో భాగంగా తల్లిదండ్రులతో కూడా స్కూల్ అభివృద్ధికి కమిటీలు ఏర్పాటు చేసి ఇందులో భాగస్వామ్యం చేసినందున తల్లిదండ్రుల బాధ్యత మరింత పెరిగిందని ఈ సంద ర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు, తల్లిదండ్రుల కమిటీ విధులు, బాధ్యతలు ,బాలల హక్కులు, తల్లిదండ్రుల కమిటీ సమావేశాల నిర్వహ ణ ,పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు ,పాఠశాల విద్యా నవరత్నాలు, ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమ స్యల తోడ్పాటు ,స్వచ్ఛ విద్యాలయ పురస్కార్, బాల బాలల విద్యాహక్కు చట్టం ఏం చెబుతోంది. సమగ్ర శిక్ష గురించి నైపుణ్యాలను పెంపొందించడం తదితర అంశాలను ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్ తెలి పారు .ఈ కార్యక్రమానికి కన్వీనర్గా హెచ్ఎం మాధవి లత, పరిశీలకులు డాక్టర్ పి టి జి శ్రీనివాసాచార్యులు, ఎం ఈ ఓ రవీందర్ నాయక్, రిసోర్స్ పర్సన్ లు నాగేశ్వరరావు పుష్పవల్లి విద్యా కమిటీల సభ్యులు మొ త్తం 13 స్కూల్లో గాను 195 మంది సభ్యులకు గాను 62 మంది హాజరైనట్లు తెలిపారు.

## మున్సిపాలిటీలో నూరు శాతం పన్నులు వసూలు చేయాలి: కమిషనర్ డాక్టర్రాధ



పొన్నూరు ఫిబ్రవరి9( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పురపాలక సంఘం అభివృద్ధికి వివిధ రకాల పన్నులైనా ఇంటి పన్ను ,ఖాళీ స్థలం పన్ను ,నీటి కొళాయి పన్ను ఆస్తి పన్ను లు నూరు శాతం వసూళ్లు చేసేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్. రాధ అన్నారు. సచివాలయంలోని వివిధ శాఖల అధికారులకు మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. గృహ యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు నేరుగా మున్సిపల్ కార్యాలయంలోనే పన్నులు కట్టేందుకు వారికి తెలియజేయాలన్నారు. వచ్చేనెల చివరికల్లా నూరు శాతం పన్నులు వసూలుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రం కోరుతూ వనితా క్లబ్ సభ్యుల నిరసన దీక్ష



నర్సాపురం, ఫిబ్రవరి 9 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో తొమ్మిదవ రోజు బుధవారం వనితా క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో16 మంది వనితా క్లబ్ సభ్యులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, వలవల సావిత్రి, చెన్నా లక్ష్మి, భరణి, అల్లం సుప్రజ, సుప్రజ పళ్ళ, పిప్పళ్ళ సుప్రజ, పోలిశెట్టి నళిని, స్వర్ణలత పాలవంచ, పుప్పాల ఉష, విజయలక్ష్మి , వెంకటలక్ష్మి, కరుణాక్రాంతి, నాగలక్ష్మి, భవాని, శశికళ తదితరులు రిలేదీక్షలో పాల్గొన్నారు. ముందుగా వనితా క్లబ్ ఆధ్వర్యంలో నరసాపురంను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ వనితా క్లబ్ సభ్యులు స్థానిక అంబేద్కర్ కూడలిలో మోకాళ్ళపై కూర్చుని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తీరప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతమైన నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి జిల్లా కేంద్రంపై పునరాలోచన చేయాలని లేదంటే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ మనసు మారాలని, నరసాపురం ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవాలని కోరుతూ జగన్మోహన్రెడ్డి వేషధారణలో ఉన్న వ్యక్తికి గులాబీ పూలు ఇచ్చి వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్, వలవల నాని, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సూరిబాబు, తాడివాడ రమేష్, కంచర్ల నాగేశ్వరరావు, పోలిశెట్టి సాంబ, వనమాల శ్రీనివాస్, కోటిపల్లి సురేష్, వన్నెంరెడ్డి శ్రీనివాస్ తదితరులు సంఘీభావం తెలిపారు.

## స్వచ్ఛతా పాటిస్తే అవార్డులు

పొన్నూరు ఫిబ్రవరి9( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పురపాలక సంఘం నందు స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగంగా వివిధ కేటగిరి లలో స్వచ్ఛత అవార్డ్స్ ఇవ్వనున్నామని స్వచ్ఛ పొన్నూరు కార్యక్రమములో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కమీషనర్ రాధా తెలిపారు.పొన్నూరు పురపాలక సంఘం నందు స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగంగా స్వచ్ఛతను పాటిస్తూ ఆదర్శంగా నిలిచినా స్కూల్స్, హాస్పిటల్స్, హోటల్స్, మార్కెట్స్, నివాసాలు, స్వచ్ఛత సంస్థలుల ,స్వయం సహాయక సంఘాలు,పురపాలక ప్రజలకు స్వచ్ఛత అవార్డ్స్ అందజేస్తామని కమీషనర్ పేర్కొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చటం నీ తరం కాదు కేసీఆర్.



నరసరావుపేట .ప్రజా పాలన : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలని అనటం కరెక్ట్ కాదని రాజ్యాంగాన్ని మార్చటం నీ వల్ల కాదని ఎమ్మార్పీఎస్ ఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీ రయ్య మాదిగ అన్నారు. బుధవారం నరసరావుపేటలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీ ర య్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ మాదిగ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కెసిఆర్ రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా మాట్లాడుతున్నారని, రాజ్యాంగం వలన కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు దేవుడిగా కొలిచే అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని అవమానపరచడం బాధాకరమని అన్నారు. తెలంగాణ వస్తే ముఖ్యమంత్రిగా దళిత నాయకులు చేస్తానని చెప్పి మాట మార్చి అతనే ముఖ్యమంత్రి సీట్లో కూర్చున్నారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చటం అనే మాట కెసిఆర్ మూర?త్వానికి నిదర్శనమని అన్నారు. తక్షణమే కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి క్షమాపణ చెప్పాలని కోరారు. జిల్లాలోని అన్ని అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మిరయ్య మాదిగ తెలిపారు .ఈ కార్యక్రమంలో లో నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు గుండాల రమేష్ మాదిగ, నరసరావు పేట మండల అధ్యక్షులు గర్నెపూడి సాగర్ బాబు, ముప్పాళ్ల మండలం అధ్యక్షులు పెనుమూరు నాగేంద్రబాబు, పేతురు ,జీ .వజ్రం ,నాగయ్య, కే శ్రీనివాసరావు, గర్నెపూడి నరేంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ పై శిక్షణా కార్యక్రమం




ఉయ్యూరు,ప్రజాపాలన ప్రతినిధి : చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలుపైన శిక్షణా కార్యక్రమం యండీఓ సునీతా శర్మ అధ్యక్షతన ఈ రోజు పెద్దఓగిరాల గ్రామము నందు జరిగింది. సర్పంచులకు యంపిటిసిలకు పంచాయతీ సెక్రటరీ లకు శిక్షణ మరియు ఎన్ ఆర్ జి యస్ పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో డ్వామా ఏపిడి యల్ శ్రీలక్ష్మి జగనన్న పచ్చతోరణం గురించి వివరించారు.కార్యక్రమంలో తాసిల్దార్ నాగేశ్వరరావు మరియు పంచాయతీ సెక్రటరీలు ఉయ్యూరు మండల సర్పంచులు పాల్గొన్నారు .

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



గోకరాజునల్లిబోయినవారిపాలెం (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : పిట్టలవానిపాలెం మండల పరిధిలోని గోకరాజునల్లిబోయినవారిపాలెంకు చెందిన ఉజ్జలయ్య శ్రీను పూరి ఇల్లు మంగళవారం అగ్నిప్రమాదం సంభవించి పూర్తిగా దగ్ధమైంది.దీనితో బాధిత కుటుంబం కట్టు బట్టలతో నిరాశ్రులయులుగా ఉండటంతో విషయం తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్రవర్మ బుధవారం సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనుమూరి సాంబమూర్తి రాజు, యేమినేని శ్రీనివాసరావు, నల్లిబోయిన పోలిరెడ్డి, బడుగు లక్ష్మయ్య, కోమట్ల కిషోర్ రెడ్డి, పమిడి వెంకట రామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హడావుడి జాస్తి.. ప్రారంభం నాస్తి



పెడన,ఫిబ్రవరి 9 ప్రజాపాలన ప్రతినిధి: గత సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన నడుపూరు-కొత్తపల్లి రహదారిని అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ నాలుగు నెలలు పూర్తయిన, పనులు ప్రారంభం కాలేదు. ఆ రోడ్డుపై ఇప్పటివరకు తట్టెడు మట్టి పడలేదు. పెడన మండలం నడుపూరు, ముదినేపల్లి మండలం కొత్తపల్లి వరకు కోడూరు, నందిగామ, లంకలకలవగుంట, ఉరివి గ్రామాల మీదగా 19.03 కి.మీ మేరా బీటీ రహదారి నిర్మించాలని ఇందుకుగాను మొత్తం రూ. 65.68 కోట్ల నిధులు వెచ్చిస్తున్నట్లు గొప్పలు చెప్పారు.అదే రోజు నడుపూరు - ఆర్ వి పల్లి రహదారి పనులు కూడా ప్రారంభోత్సవం చేశారు. దీని నిమిత్తం రూ. 1.30 కోట్ల నిధులు ఖర్చు చేస్తారని చెప్పుకొచ్చారు. పై రెండు రోడ్లలో ఇప్పటివరకు పైసా పని కూడా చేయలేదు.ఆంధ్రప్రదేశ్ రోడ్ల అధ్వాన పరిస్థితిపై పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో జనసేన పార్టీ డిజిటల్ క్యాంపస్ నిర్వహించడం తెలిసిన విషయమే.ఎమ్మెల్యే జోగి రమేష్ ప్రారంభోత్సవ ఆర్భాటాలు తప్ప, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభని పట్టించుకోరని నియోజకవర్గం ప్రజలు అనుకుంటున్నారు.పెడన మండలంలో ఈరోజు మరో రెండు శిలాఫలకాలు వెలిశాయి.పెడన నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి నరకానికి నకళ్ళు గా తయారయ్యాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు కోరుకునేది శిలాఫలకాలు కాదు. శాశ్విత రోడ్లు. ప్రారంభోత్సవాలు కాదు, ప్రారంభించిన రోడ్లను పూర్తి కావాలని కోరుకుంటున్నారు.

## పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి09: కోవిడ్ మూడోవ దశ నడుస్తున్న సమయంలో పారిశుధ్యమనేది అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఎంతైనా ఉందని బాపులపాడు ఎంపీపీ నగేష్ అన్నారు. ఘన వ్యర్థ సంపద కేంద్రం నిర్వహణ పై బాపులపాడు పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారి కేంద్రం వద్ద ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సరిపల్లి కమలాబాయి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంపీపి వై నగేష్ , జడ్పీటీసీ కొమరవెల్లి గంగాభవానీ ఎంపిడివో ప్రసాద్ పాల్గొన్నారు. క్లాప్ మిత్ర , షేడ్ మిత్రులు ఉద్దేశించి ప్రసంగిస్తు పారిశుధ్య రంగంలో ఉన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశానికి 27 గ్రామాల నుంచి క్లాప్ మిత్రాలు , షేడ్డు మిత్రాలు హాజరైయ్యారు. చెత్త నుంచి సంపద ఏలా తయారు చేయాలని మెళకువలు పై శిక్షణ ఇచ్చారు. మాస్టర్ ట్రైనర్లు గా ఈవోలు మస్తానరావు , అంజనేయలు వ్యవహారించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ చందు రమాదేవి , గ్రామ సర్పంచులు ,ఎంపిటిసి లు , పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఈవోపిఆర్డి ప్రభాకరావు , సూపరింటెండెంట్ మారుతీరావు , పంచాయతీ రాజ్ ఏఈ జయరాజ్ పలు శాఖల అధికారులు, పంచాయతీ ఉద్యోగులు , సిబ్బంది , పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### వైకాపా పార్టీ కార్యకర్త రాయి వెంకట కృష్ణారావుకు నివాళి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి09: బాపులపాడు మండలం వీరవల్లీ గ్రామంలో ఇటివల మరణించిన వైకాపా పార్టీ కార్యకర్త రాయి వెంకట కృష్ణారావు చిత్రపటానికి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ,తో పాటు గ్రామ పార్టీ,నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించి కృష్ణారావు కుమారులు రాయి వెంకటేశ్వరరావు ,రాయి ప్రభు కుమార్ తో పాటు కుటుంబ సభ్యలను పరామర్శించారు.అనంతరం జంగా కృష్ణమూర్తి ఉద్యోగులు ప్రభుత్వంలో అంతరభాగమేని , ఉద్యోగులు , ప్రభుత్వం ఒకటేన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులు ఇబ్బందులు తెలుసునని ఆర్థిక పరిస్థితి బట్టి సాధ్యమైనంత వరకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కృష్ణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతున్న కొద్ది ఉద్యోగుల వేతనాలు సంబంధించిన డిమాండ్లను తప్పకుండాదశలవారీగా నేరవేరుస్తారనిఎమ్మెల్సీజంగా కృష్ణమూర్తి అన్నారు.

# సల్మాన్ మూవీలో విక్టరీ వెంకటేశ్!



వెంకటేశ్ ను ఒకసారి గమనిస్తే తాను స్టార్ ప్రొడ్యూసర్ తనయుడిననీ .. స్టార్ హీరోనని బిగదీసుకుని కూర్చోవడం ఎప్పుడూ ఎక్కడా కూడా కనిపించదు. ఇన్నేళ్ల కెరియర్లో ఎన్నో సినిమాలు చేసిన ఆయన ఇంతకాలంగా ఇక్కడ పొడించిందేమీ లేదని ఒక వేదికపై అనడం ఆయన సింప్లి సిటీకి నిదర్శనం. కథ బాగుంటే రీమేకులు చేయడానికీ .. మల్టీ స్టారర్లు చేయడానికి ఆయన ఎప్పుడూ కూడా వెనుకాడరు. టాలీవుడ్ స్టార్ హీరోలతో ఆయన ఎంత ఫ్రెండ్లీగా ఉంటారో .. ఇతర భాషల్లోని హీరోలతోను అదే ఫ్రెండ్షిప్ ను కొనసాగిస్తూ ఉంటారు.బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ తో వెంకీకి మంచి సాన్నిహిత్యం ఉంది. అందువల్లనే ఆయన సినిమాలో వెంకటేశ్ ఒక కీలకమైన రోల్ చేయనున్నట్టుగా చెబుతున్నారు. బాలీవుడ్ లో సల్మాన్ హీరోగా ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా 'కభీ ఈద్ కభీ దివాళి' అనే ఒక సినిమాను ప్లాన్ చేశాడు.సల్మాన్ సరసన నాయికగా పూజ హెగ్డేను తీసుకున్నారు. ఆ సినిమాకి సంబంధించిన అగ్రిమెంట్ పై ఆమె సైన్ చేసింది కూడా. అయితే కొన్ని కారణాల వలన ఈ ప్రాజెక్టు పట్టాలెక్కలేదు. దాంతో ఈ సినిమా ఆగిపోయిందనే అంతా అనుకున్నారు.కానీ ఈ సినిమా ఆగిపోలేదట .. కరోనాతో పాటు కొన్ని ఇతర కారణాల వలన ప్రాజెక్టు ఆలస్యమైందట అంతే. అయితే ఈ గ్యాపులో ఈ సినిమా టైటిల్ ను మార్చేశారట. కొత్త టైటిల్ గా 'భాయ్ జాన్' ను సెట్ చేసినట్టుగా తెలుస్తోంది. మార్చి 15 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని చెబుతున్నారు. ఫ్యామిలీ డ్రామా జోనర్లో ఈ సినిమా రూపొందనుందని అంటున్నారు. ఈ సినిమా లోనే ఒక కీలక పాత్రలో వెంకటేశ్ సందడి చేయనున్నారన్న మాట.'నారప్ప' .. 'దృశ్యం' రీమేకులతో హిట్లు కొట్టేసిన వెంకటేశ్ తన తాజా చిత్రంగా 'ఎఫ్ 3' సినిమా చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ముగింపు దశకి చేరుకుంది. ఏప్రిల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఆ తరువాత ఆయన సురేశ్ ప్రొడక్షన్స్ లో మరో రీమేకులో చేయనున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఇక పూజ హెగ్డే విషయానికి వస్తే .. తమిళంలో విజయ్ సరసన ఆమె చేసిన 'బీస్ట్' విడుదలకి రెడీ అవుతోంది. త్రివిక్రమ్ – మహేశ్ ప్రాజెక్టు కోసం త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. తన తాజా చిత్రమైన 'రాధేశ్యామ్' కోసం అభిమానులతో పాటు ఆమె కూడా ఎంతో ఆసక్తితో .. ఆత్రుతతో ఎదురుచూస్తోంది. ఈ పాన్ ఇండియా సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొడితే పూజను పట్టుకోవడం కష్టమే!

## భీమ్లా" రిలీజ్ పై ఓ రేంజ్ లో ఉన్న హైప్..కానీ..!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ తో తన సినిమాలకు మరింత స్థాయిలో క్రేజ్ ఎలా ఏర్పడుతుందో ఇప్పుడు తాను నటించిన లేటెస్ట్ భారీ మాస్ యాక్షన్ చిత్రం "భీమ్లా నాయక్" చూపిస్తుంది. అవ్వడానికి రీమేక్ అయ్యినా కూడా పవన్ మాస్ యుఫోరియా ఇప్పుడు ఈ చిత్రాన్ని ఇంకో లెవెల్లో నిలబెట్టింది.ఈ రెండు రోజుల్లో ఈ సినిమా రిలీజ్ పట్ల సోషల్ మీడియాలో నెలకొన్న హైప్ అయితే వేరే లెవెల్లో కనిపిస్తుంది అని చెప్పాలి. దాదాపు ఈ నెలలోనే రిలీజ్ ఉంటుంది అని వార్తలు వినిపిస్తుండడంతో భీమ్లా నాయక్ పై హైప్ ఇప్పుడు వేరే లెవెల్ కి చేరుకుంది.అయితే ఇదంతా బాగానే ఉన్నా ఈ చిత్రం విడుదల మాత్రం పరిస్థితులు థియేటర్స్ లో బాగా ఉన్నప్పుడే వస్తుందని అంతా గుర్తుంచుకోవాలి. టికెట్ ధరల ఇష్యూ ఇంకా సెటిల్ కాలేదు అలాగే ఏపీలో థియేటర్స్ కి 100 శాతం అక్యుపెన్సీ అనుమతులు రావాల్సి ఉంది. ఇవి సెటిల్ అయితేనే భీమ్లా నాయక్ డెఫినెట్ గా ఈ నెలలో రిలీజ్ అవ్వనుంది. మరి అభిమానులు అయితే దీనికి కూడా ప్రిపేర్ అయ్యి ఉండాలి.

# సర్కారు వారి పాట" నుంచి బ్రాండ్ న్యూ పోస్టర్ కి గెట్ రెడీ!

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశురాం పెట్ల తెరకెక్కిస్తున్న ఈ చిత్రం పై సాలిడ్ అంచనాలు కూడా నెలకొన్నాయి. మరి ఇప్పుడు ఈ చిత్రం నుంచి మేకర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫస్ట్ సాంగ్ ని రిలీజ్ చెయ్యడానికి డేట్ ఫిక్స్ చెయ్యగా ఈ గ్యాప్ లో మేకర్స్ కొన్ని అప్డేట్స్ ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు.మరి అందులో భాగంగా ఈ చిత్రం నుంచి ఈరోజు సాయంత్రం ఒక ఇంట్రెస్టింగ్ పోస్టర్ ని రిలీజ్ చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. తమ ఫస్ట్ రొమాంటిక్ నెంబర్ కళావతి నుంచి బ్రాండ్ న్యూ పోస్టర్ ని సాయంత్రం 4 గంటల 5 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నట్టు ఇప్పుడు కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ పోస్టర్ అండ్ సాంగ్ మరి మరింత క్రేజ్ నెలకొంది. ఇక ఈ పోస్టర్ అయితే ఎలా ఉంటుందో చూడాలి. మరి ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ మరియు మహేష్ నిర్మాణ సంస్థ సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.




# మంచు విష్ణు బాధ అదేనా..?



సినీ ఇండస్ట్రీలో సమస్యలపై మెగాస్టార్ చిరంజీవి గత నెలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సమావేశమైన సంగతి తెలిసిందే. సీఎం ఆహ్వానం మేరకు భేటీ అయ్యాయని తెలిపిన చిరు.. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఒడిదుకులను ఆయన దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు.సినిమా టికెట్ల ధరలను పెంచాలని.. కోవిడ్ దృష్ట్యా కష్టాల్లో ఉన్న సినీ కార్మికులను ఆదుకోవాలని.. నిర్మాతలు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్లకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. జగన్ తో సమావేశం పూర్తి సంతృప్తిగా జరిగిందని.. త్వరలో ఇండస్ట్రీకి తీపి కబురు వస్తుందని అన్నారు. అయితే సీఎంతో చిరంజీవి భేటీపై ఇటీవల 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు సంచలన కామెంట్స్ చేసారు.ఇటీవల తిరుపతిలో మీడియాతో మంచు విష్ణు మాట్లాడుతూ.. "చిరంజీవిగారు జగన్ ని కలిశారు. అది వ్యక్తిగత సమావేశం. దానిని అసోసియేషన్ మీటింగ్ గా భావించకూడదు" అని కీలక వ్యాఖ్యలు చేసారు. టికెట్ ధరల వివాదంపై తెలుగు ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్ణయం మేరకు నడుచుకుంటామని.. 'మా' అధ్యక్ష పదవిలో ఉన్న కారణంగా వ్యక్తిగత అభిప్రాయాలకు దూరంగా ఉండాలన్నదే తన అభిమతమన్నారు. తాను ఏమి మాట్లాడినా అసోసియేషన్ తరపున మాత్రమే ఉంటుందన్నారు. అయితే జగన్ తో చిరు భేటీ గురించి మంచు విష్ణు చేసిన ఈ కామెంట్స్ పై నెటిజన్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్ చేసారు.చిత్ర పరిశ్రమలో సమస్యల పరిష్కారానికి ఎవరో ఒకరు ముందడుగు వేస్తున్నప్పుడు.. వీలైతే మద్దతు అందించాలి లేదా సైలెంట్ గా ఉండాలి అని మంచు విష్ణుకు సూచిస్తున్నారు. చిరంజీవి ఇండస్ట్రీ బిడ్డగా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్తుంటే.. అది ఆయన వ్యక్తిగతమని.. అసోసియేషన్ మీటింగ్ గా భావించకూడదని కామెంట్స్ చేయడం వెనుక అసలు ఉద్దేశ్యమేంటని ప్రశ్నిస్తున్నారు.ఒకవేళ ఏపీలో సినిమా టికెట్ రేట్లు పెంచి.. సినిమా వాళ్ళు అడిగిన కోరికలు తీరిస్తే క్రెడిట్ అంతా మెగాస్టార్ చిరంజీవికి వెళ్తుందని మంచు విష్ణు బాధ అని.. అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేసారని విమర్శిస్తున్నారు. అంతేకాదు ఏపీ సీఎంతో దగ్గరి సంబంధాలు బంధుత్వాలు కలిగి ఉన్నప్పటికీ.. ఈ విషయంలో మంచు ఫ్యామిలీని ఇన్వాల్వ్ చేయలేదని.. వాళ్ళని పట్టించుకోలేదనే బాధతో అలా మాట్లాడారని నెటిజన్స్ కామెంట్స్ చేసున్నారు. 'మా' అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి బంధువుగా అసలు ఈ సమస్యను ఇంత వరకు రానీయకుండా చూడాల్సిందని.. అప్పుడు మీరు ఏం మాట్లాడినా దానికో అర్థం ఉండేదని.. ఇప్పుడు చిరంజీవి ఇండస్ట్రీలో సమస్యలపై సమావేశాలు జరుపుతుంటే 'అది పర్సనల్ మీటింగ్' అంటూ మాట్లాడటం ఎంత వరకు సబబని ప్రశ్నిస్తున్నారు. ఇకపోతే మంచు విష్ణు అదే మీడియా ముందు మాట్లాడుతూ.. గతంలో రామారావు – నాగేశ్వరరావు ఏవిధంగా పెద్దన్న పాత్ రపోషించారో.. ఇప్పుడు చిరంజీవి – మోహన్ బాబు – బాలకృష్ణ – నాగార్జున – వెంకటేశ్ – కృష్ణంరాజు – కృష్ణ పెద్దవాళ్లుగా ఉన్నారన్నారని పేర్కొనడం గమనార్హం.

# సూపర్ స్టార్ అరబిక్ కుత్తు ప్రోమోకు సూపర్ రెస్పాన్స్

తమిళ సూపర్ స్టార్ విజయ్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా నెల్సన్ దర్శకత్వంలో రూపొందిన బీస్ట్ సినిమా విడుదలకు సిద్దం అయ్యింది. షూటింగ్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా ను ఈ సమ్మర్ కానుకగా విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే సినిమాకు సంబంధించిన హడావుడి తమిళ సోషల్ మీడియాలో మొదలు అయ్యింది. తాజాగా ఈ సినిమా నుండి మొదటి పాటను విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. అనిరుద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పాటల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో మొదటి పాట ప్రకటన రావడంతో అభిమానులు మరింత ఉత్సాహంతో పాట కోసం వెయిట్ చేస్తున్నారు. ఈ సమయంలో ఫిబ్రవరి 14న బీస్ట్ మూవీ నుండి మొదటి పాటను విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. మొదటి పాట గా అరబిక్ కుత్తును అనిరుద్ ప్లాన్ చేస్తున్నాడు. ఆ విషయాన్ని ప్రోమో రూపంలో షేర్ చేశారు.నాలుగు అయిదు నిమిషాల పాట కోసం ఆరు నిమిషాల ప్రోమోను నిన్న విడుదల చేసిన విషయం తెల్సిందే. ఆ ప్రోమో లో దర్శకుడు నెల్సన్ సంగీత దర్శకుడు అనిరుద్ మరియు ఆ పాటను రాసిన శివ కార్తికేయన్ లు సరదాగా ముచ్చటించుకోవడం చూపించారు. చివర్లో విజయ్ కూడా ఈ ముగ్గురితో ఫోన్ లో మాట్లాడటం ఆ వీడియోలో చూడవచ్చు. భాష తో సంబంధం లేకుండా ఈ వీడియో ప్రస్తుతం యూట్యూబ్ లో భారీ వ్యూస్ ను దక్కించుకుంటుంది.పాట అనౌన్స్ చేయడం కోసం సరదాగా నెల్సన్ మరియు అనిరుద్ లు ప్లాన్ చేసిన ఈ వీడియో కాస్త పాట పై అంచనాలను ఆకాశమే హద్దు అన్నట్లుగా పెంచేసింది. ఈ వీడియో కొన్ని గంటల్లోనే ఏకంగా 10 మిలియన్ ల వ్యూస్ ను సొంతం చేసుకుంది. ఒక పాటను ఇలా కూడా ప్రకటిస్తారా అంటూ ప్రతి ఒక్క సినీ అభిమాని మరియు సంగీత ప్రియులు కూడా ఈ వీడియోను ఆసాంతం చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మొత్తానికి బీస్ట్ యొక్క మొదటి పాట ప్రోమో నెట్టింట చేస్తున్న సందడి చూస్తుంటే పాట విడుదల తర్వాత ఆ పాట అయినా ఇన్ని వ్యూస్ ను దక్కించుకుంటుందా అంటూ కామెంట్స్ వస్తున్నాయి.ఇప్పటి వరకు అనిరుద్ ఎన్నో రకాల కుత్తు పాటలను ట్యూన్ చేశాడు. విజయ్ గత చిత్రం మాస్టర్ లో అనిరుద్ చేసిన మాస్టర్ కమింగ్ పాట తరహాలో ఉండే పాటలను కుత్తు అంటారు. బీస్ట్ లో కూడా కుత్తు ను ప్లాన్ చేశాడు.. అది కూడా అరబిక్ కుత్తు అవ్వడం వల్ల తమిళ ప్రేక్షకులు నోరు వెళ్లబెడు తున్నారు. ఈ పాట భాష




తో సంబం ధం లేకుండా గతంలో అనిరుద్ ఇచ్చిన కొలవెరిడి తరహాలో వైరల్ అవ్వబోతుంది అంటూ మేకర్స్ నమ్మకంతో ఉన్నారు. అరబిక్ కుత్తు సాంగ్ ప్రోమోకే ఇంత రెస్పాన్స్ వస్తే ఇక పాట విడుదల అయిన తర్వాత మరెంత హంగామా ఉంటుందో చూడాలి.

## 3 ఏళ్ల తర్వాత బ్రాండ్ అంబాసిడర్‌గా మెగాస్టార్?



మెగాస్టార్ చిరంజీవి రాజకీయాలను పక్కనపెట్టి సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత 'ఖైదీ నెం.150', సైరా నరసింహారెడ్డి వంటి సినిమాలతో మంచి హిట్స్‌ని అందుకున్నాడు. ప్రస్తుతం చిరు నటించిన 'ఆచార్య' విడుదలకు సిద్ధంగా ఉండగా, మరో నాలుగైదు ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉన్నాడు. అయితే సినిమాల పరంగా కుర్ర హీరోలతో పోటీ పడుతున్న చిరంజీవి ఇప్పుడు బ్రాండ్ అంబాసిడర్‌గా మారబోతున్నట్టు తెలుస్తుంది.తాజాగా ఓ రియల్ ఎస్టేట్ కంపెనీకి చిరంజీవి బ్రాండ్ అంబాసిడర్‌గా సైన్ చేసినట్లు తెలుస్తోంది. చిరు సైన్ చేసిన బ్రాండ్ అధికారిక ప్రకటన త్వరలో రానుందట. అయితే దాదాపు 13 సంవత్సరాల తర్వాత చిరు బ్రాండ్ అంబాసిడర్‌గా చేయబోతున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే మహేశ్ బాబు, రామ్ చరణ్ కూడా రియల్ ఎస్టేట్ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్స్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
INVESTORS AMONGST MEMBERS
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com